రాజధాని జంక్షన్ వద్ద 50 కిలోల గంజాయి పట్టివేత

ఇద్దరు అరెస్టు... ఒకరు పరారీ... కారు సీజ్... సెల్ ఫోన్ సీజ్

విశాలాంధ్ర-అరకులోయ : పర్యాటక కేంద్రమైన అరకులోయ పట్టణంలో రాజధాని జంక్షన్ వద్ద గురువారం సాయంత్రం అరకులోయ సర్కిల్ పోలీసులు ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలలో ఒడిస్సా సరిహద్దు రాష్ట్రం నుండి మైదాన ప్రాంతానికి కారులో తరలిపోతున్న 50 కిలోల గంజాయిని అరకులోయ పోలీసులు పట్టుకున్నారు. ఈ గంజాయి విలువ సుమారు రెండు లక్షల రూపాయలు ఉంటుందని అరకులోయ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్ హిమగిరి శుక్రవారం తెలిపారు. తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్పష్టమైన సమాచారం మేరకు గురువారం సాయంత్రం నాలుగున్నర గంటల నుండి రాజధాని జంక్షన్ వద్ద వచ్చి పోయే వాహనాలకు తనిఖీలు చేపట్టమన్నారు. ఈ తనిఖీలలో తప్పుడు రిజిస్ట్రేషన్ నెంబర్‌తో మైదాన ప్రాంతానికి అక్రమంగా తరలిపోతున్న 50 కిలోల గంజాయిని పట్టుకున్నమన్నారు. కేరళ రాష్ట్రం కోజికోడ్ జిల్లాకు చెందిన ఓరువలై గ్రామవాసి నసీబ్ (32), అలాగే ఒడిస్సా రాష్ట్రం జిల్లా మల్కాన్గిరి జిల్లా చిత్రకొండ తాలూకా అంగ్రీయగూడ కాలనీ చెందిన తుమంత్(26)లను అరెస్టు చేస్తామన్నారు. అలాగే కోరపుట్ జిల్లా టిక్రిపుట్ గ్రామానికి చెందిన అభి అనే వ్యక్తి పరారీలో ఉన్నట్లు సీఐ తెలిపారు. పోలీసుల తనిఖీలలో ఐదు కేజీలతో కూడుకున్న పది బ్యాగులను పట్టుకున్నమన్నారు. అనాధికార రిజిస్ట్రేషన్ నెంబర్ ఏపీ 39 జే కే 4174 నెంబర్‌తో గంజాయి రవాణా చేస్తున్నారని వాస్తవానికి గంజాయి అక్రమ రవాణా జరుగుతున్న కారు రిజిస్ట్రేషన్ నెంబర్ కెల్ 13AK 4240 అంటూ ఆయన స్పష్టం చేస్తారు. కారును సీజ్‌తోపాటు సెల్‌ఫోన్ కూడా స్వాధీనపరుచుకున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ కేసుపై దర్యాప్తు కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అరకులోయ ఎస్సై సంతోష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వారపు సంతలో జోరుగా నకిలీ విత్తనాల విక్రయాలు

- మోసపోతున్న గిరి రైతులు...
- పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర-డుంబ్రిగుడ : వ్యవసాయ రైతులు నష్టపోకుండా ఉండాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది రాయితీతో నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేస్తుంది. దీంతోపాటు ప్రైవేట్ లో విక్రయించా లన్న ప్రభుత్వ అనుమతి తప్పనిసరి. ప్రభుత్వ అనుమతితోనే బయట కూడా కూరగాయలతో పాటు ఇతర విత్తనాలు విక్రయించాల్సి ఉంది. కానీ ఇక్కడి గిరిజన ప్రాంతం లోని వారపు సంతల్లో ఎటువంటి అనుమతులు తీసుకోకుండా కూరగాయలు, రాజ్ మా, ఢిల్లీ పిక్కలతోపాటు పలు రకాల అపరాల విత్తనాలను విచ్చలవిడిగా వ్యాపారులు విక్రయిస్తున్నారు. నకిలీ విత్తనాలను కొనుగోలు చేసి వ్యవసాయ పంటలు సాగు చేసిన రైతులు పంటలు సరిగా పండక పోవడంతో ఆర్థికంగా నష్టపోతున్నారు. మండలంలోని అరకు వారపు సంతలో దుకాణాలు ఏర్పాటు చేసి విచ్చలవిడిగా నకిలీ విత్తనాలను విక్రయిస్తున్నారు. వీటితోపాటు అరకు వారపు సంత తో పాటు కించమండ వారపు సంతలో, మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో విచ్చలవిడిగా అధిక ధరలతో ఎరువులను సైతం విక్రయిస్తున్నారు. సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో విచ్చలవిడిగా ప్రైవేటు వ్యాపారులు నకిలీ విత్తనాలను విక్రయిస్తూ లాభర్జన చేసుకుంటున్నారు. వీటిని కొనుగోలు చేసి వ్యవసాయం సాగు చేసిన గిరి రైతులు పంటలు కోల్పోయి ఆర్థికంగా కుదేల్ అవుతున్నామని గిరి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి వారపు సంతల్లో విక్రయిస్తున్న నకిలీ విత్తనాలపై చర్యలు తీసుకోవాలని గిరి రైతులు కోరుతున్నారు.

పేదల జీవనోపాధికి బ్యాంకుల సహకారం అందించాలి : కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు: పేదల జీవన ప్రమాణాల మెరుగుకు బ్యాంకులు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ స్పష్టం చేసారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో బ్యాంకర్లు, జిల్లా అధికారులతో ప్రత్యేక డిస్ట్రిక్ట్ కో ఆర్డినేషన్ కమిటీ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. సందర్భంగా ఇటీవల వరుసగా వస్తున్న వరదలు, వాసలకు జిల్లా ప్రజలకు, రైతాంగానికి కలిగిన నష్టాలను వివరించారు. పంటలు నష్టపోయిన రైతులకు బ్యాంకులు రుణాలు అందించి ఆదుకోవాలని సూచించారు. రహదారుల భవనాల శాఖ రోడ్లు 30 కిలో మీటర్ల మేరకు నష్టం వాటిల్లిందని, 37 కల్వర్టులు దెబ్బతిన్నాయని వాటి మరమ్మతులకు, నిర్మాణాలకు రూ.450 కోట్ల మేరకు అవసర మవుతుందన్నారు. పంచాయతీ రాజ్ రోడ్లు 25 కిలో మీటర్ల వరకు విధిలమై పోయాయని రూ.153.78 లక్షల నష్టం వాటిల్లిందన్నారు. 320 గృహాలకు నష్టం జరిగిందన్నారు. గృహాలకు రూ.1.19 లక్షలు నష్టపరిహారం అందిస్తామన్నారు. పూరిళ్ల రెండు దెబ్బతిన్నాయని వాటికి రూ.16 వేల చొప్పున పరిహారం అందిమన్నారు. చింతూరు డివిజన్ పరిధిలోని 800 కుటుంబాలని సురక్షిత ప్రాంతాలకు తరలించిన పునరావాసం ఏర్పాటు చేసామని స్పష్టం చేసారు. 14 గ్రామాలకు వరద ప్రభావం ఏర్పడందన్నారు. 2398 హెక్టార్లలో రూ.329 లక్ష ల వరిపంట నీట మునిగి నష్టం ఏర్పడిందని చెప్పారు. మూడు హెక్టార్లలో రూ.1,19,880లు నష్టం జరిగిందని పేర్కొన్నారు. పశువులు 7, గొర్రెలు మేకలు 89, కోళ్లు 150 వరకు మృతి చెందాయని, ప్రభుత్వ నిబంధనల మేరకు పరిహారం అందించాలని అధికారులను ఆదేశించారు. 33 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి 150 వైద్య శిబిరాలు నిర్వహించి వైద్య సేవలు అందించామన్నారు. మత్స్యకారులకు సంఘాలు ఏర్పాటు చేసి ప్రత్యేకంగా చేపల పెంపకం చేపట్టాలని చెప్పారు. రిజర్వాయర్లలో కేజ్ కల్చర్ ఏర్పాటు చేస్తే మత్స్యకారులకు లాభదాయక మన్నారు. అదే విధంగా మార్కెటింగ్ సదుపాయలు కల్పించాలని సూచించారు. పర్బువల్ విధానంలో పాడేరు ఐటిడిఏ పి.ఓ. వి.అభిషేక్, రంపచోడవరం పి. ఓ కె. సింహాచలం, యూబిఐ రీజనల్ మేనేజర్ పి.నరేష్, ఎస్. బి.ఐ.ఆర్. ఎం. అభిషేక్, ఎపిజివిబి ఆర్.ఎం.శరత్‌చంద్ర, డిసిసిబి సి.ఇ.ఓ శ్రీనివాస రావు సమావేశంలో ఎల్.డి. ఎం.మాతు నాయుడు, డి.ఆర్.డి.ఏ పిడి వి.మురళి జిల్లా వ్యవసాయాధికారి ఎస్. బి. ఎస్. నంద్, నాబార్డు డిడి ఎం రావూరి చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లలతో పనులు చేయించడం సరికాదు

- ఉలిపిరి ఆశ్రమ పాఠశాలలో పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలి
- ఆర్‌విఎస్ కుమార్ డిమాండ్

విశాలాంధ్ర-కొమరాడ : మండలంలోని ఉలిపిరి గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలిక ఉన్నత పాఠశాలలో పిల్లలతో ఉపాధ్యాయులు పనులు చేయించడం సరికాదని ఏఐటీయుసి జిల్లా కార్యదర్శి ఆర్ వి ఎస్ కుమార్ అన్నారు. ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినీలతో పనులు చేయించడం చాలా బాధాకరమని గురువారం శుక్రవారం పలు పత్రికల్లో వచ్చిన వార్తల్లో ఆయన స్పందించి ఈ సందర్భంగా పత్రిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులతో వ్యవహరిస్తున్న శైలి సరికాదన్నారు. అలాగే విద్యార్థులకు చదువు చెప్పకుండా పెట్టి చాకిరి చేయించుకోవడం పై తీవ్రంగా ఖండించారు. అలాగే ఉపాధ్యాయులు సమయానికి పాఠశాలకు వెళ్లి విద్యా బోధనలు చేయకపోవడంపై ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎవరైతే తప్పు చేశారో వారిపై పూర్తి విచారణ చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని లేకపోతే భవిష్యత్తులో పోరాటాలు ఉధృతం చేస్తామని తెలిపారు. ఆశ్రమ పాఠశాలలో గొడవలకు కారణమైన వారిని విచారణ చేసి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పిల్లల జీవితాలను చక్కదిద్దే ఉపాధ్యాయులు ఇలా ఒకరిపై ఒకరు తప్పుడు ఫిర్యాదులు చేసుకొని విద్యార్థుల జీవితాలను నాశనం చేయడం సరికాదు అన్నారు. తక్షణమే కలెక్టర్ ఐటిడిఏ పిఓ స్పందించి ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అగ్గిదొర మృతి పార్టీకి తీరని లోటు

సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాలేపల్లి సత్యనారాయణ

అగ్గిదొర (ఫైల్)

విశాలాంధ్ర - చింతపల్లి : భారత కమ్యూనిస్టు పార్టీ చింతపల్లి మండల సమితి సభ్యుడు సీందేరి అగ్గిదొర మరణం మన్య ప్రాంతంలో పార్టీకి తీరని లోటని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాలేపల్లి వెంకటరమణ అన్నారు. జీకే వీధి మండలం చట్రాపల్లి బాధిత గిరిజనులను పరామర్శించేందుకు ఆ పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణతో కలిసి వచ్చిన ఆయన మండలంలోని లంబసింగి పంచాయతీ భీమనాపల్లి గ్రామంలో మరణించిన సిపిఐ పార్టీ సీనియర్ నాయకుడు సిందేరి అగ్గిదొర పార్థివదేహాన్ని వారు సందర్శించి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పార్టీకి ఆయన చేసిన సేవలను కొనియాడారు.

డిప్యూటీ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-రాజవొమ్మంగి : డిప్యూటీ కలెక్టర్, రాజవొమ్మంగి మండల ప్రత్యేక అధికారి ఇ జాన్ రాజ్ శుక్రవారం మండలంలో పలు ప్రభుత్వ కార్యాలయాలలో ఆకస్మిక తనిఖీ చేపట్టారు. జిల్లా పరిషత్ హైస్కూలు, పంచాయితీ కార్యాలయం, అంగన్‌వాడి సెంటర్, రైతు భరోసా కేంద్రం, ప్రభుత్వ హాస్పిటల్‌ను తనిఖీ చేశారు, హాస్పిటల్ లో రోగులకు అందుతున్న వైద్యం,మందుల స్టాక్ ను పరిశీలించారు. అనంతరం ఎంపిడిఓ కార్యాలయం లో అధికారులతో సమావేశం ఏర్పాటుచేసి అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట ఎంపిడిఓ యదగిరేశ్వరావు, డిప్యూటీ తహశీల్దార్ అల్లు సత్యనారాయణ, ఏపీఓ సురేష్, పంచాయితీ సెక్రెటరీ మల్లేశ్వరావు తదితరులు ఉన్నారు.

ఏ.ఎస్.డి.ఎస్. ఆధ్వర్యంలో వరద బాధితులకు నిత్యావసరాలు పంపిణీ

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండల కేంద్రం రేకపల్లిలో ఏ.ఎస్.డి.ఎస్ సంస్థ డైరెక్టర్ వి గాంధీ బబు ఆధ్వర్యంలో గోదావరి శబరి నదుల వరదల ప్రభావిత ప్రాంతల నుండి పునరావాస కేంద్రాలలో తాత్కాలిక వసతులు ఏర్పాటు చేసుకున్న ఇప్పురు, ధర్మాతాళ్ళ గూడెం గ్రామాలలోని మొత్తం 284 కుటుంబాలకు స్థానిక శాసన సభ్యులు శ్రీమతి శ్రీ శిరీషా దేవి చేతుల మదుగా నిత్యావసర సరుకులు, పది కేజీల బియ్యం, మూడు కేజీల కందిపప్పు, బెడ్ షీట్స్, టవల్స్, దుప్పట్లు, దిండ్లు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీమతి శిరీష, శాసన సభ్యులు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలోని వరద భాధితుల కష్టాలను అర్థం చేసుకుని వి.గాంధిబాబు, వ్యవస్థాపక అధినేత బాధితులకు ఎప్పటికప్పుడు సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. గాంధీబాబు మాట్లాడుతూ ఇప్పటి వరకు 1200. కిట్స్ రూపములో వరద బాధితులకు అందించడము జరిగినదని, ప్రకృతి వైపరిత్యాలలో సంస్థ తరపున సహాయ సహకారాలు అందిస్తుంటానని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్, ఎమ్.పి.డి.ఒ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ఎ.ఎస్.డి.ఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

చట్రాపల్లి బాధిత గిరిజనులను ప్రభుత్వమే ఆదుకోవాలి

- సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాలేపల్లి వెంకటరమణ, అల్లూరి జిల్లా కార్యదర్శి సత్యనారాయణ
- చట్రాపల్లి గ్రామాన్ని సిపిఐ నాయకులు సందర్శన

విశాలాంధ్ర-చింతపల్లి/జీకే వీధి : ప్రకృతి ప్రకోపానికి విలవిలలాడిన చట్రాపల్లి గిరిజనులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాలేపల్లి వెంకటరమణ అన్నారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు అతలాకుతలమైన జీకే వీధి మండలం గాలికొండ పంచాయతీ చట్రాపల్లి గ్రామంలో కొండ చరియలు విరిగిపడి కుమారి అనే 20 ఏళ్ల యువతి మృతి చెందడంతో పాటు, పలువురు గాయాలపాలు కావడం, మూగజీవాల మృత్యువాత పడటం, కుటుంబాలన్నీ నిరాశ్రయు లవ్వడంతో స్పందించిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాలేపల్లి వెంకటరమణ శుక్రవారం ఆ పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ తో కలిసి ఆ గ్రామాన్ని సందర్శించారు. మృతిచెందిన కుమారి, గాయపడిన వారు ఒకే కుటుంబానికి చెందిన వారు కావడం గమనార్హం. గాయపడిన వారికి సప్పర్ల ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొందు తున్నారని గ్రామస్తులు ఆయనకు వివరించడంతో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) బాధితులకు అండగా ఉంటుందని, ప్రకృతి ప్రకోపం వలన చట్రాపల్లి గ్రామస్తులకు కలిగిన నష్టాన్ని తమ పార్టీ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని అన్నారు. మరణించిన యువతి కుటుంబానికి 25 లక్షల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని, గాయపడిన వారికి ఐదు లక్షల నష్టపరిహారం ఇవ్వాలని, చట్రాపల్లి గ్రామంలో నివాసం ఉంటున్న 37 గిరిజన కుటుంబాలకు నివాస గృహాలు ఏర్పాటు చేయాలనీ ఆయన డిమాండ్ చేశారు. మన్య ప్రాంతంలో కురిసిన అతి భారీ వర్షాలకు నష్టపోయిన రైతులందరికీ నష్ట పరిహారం అందేలా చూడాలని అధికారులకు ఆయన విజ్ఞప్తి చేశారు. అల్లూరి జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ మాట్లాడుతూ గాయపడిన వారికి పూర్తిగా నయమయ్యే వరకు ప్రభుత్వమే బాధ్యత తీసుకోవాలన్నారు. రైతులు పెంచుకునే మూగజీవులు, పాడి పశువులు మేకలు, గొర్రెలు సుమారు 76 మూగజీవులు మృతి చెందాయని, ఆరు గృహాలు పూర్తిగా ధ్వంసం అయ్యాయని, ఈ నష్టాన్ని ప్రభుత్వమే భర్తీ చేసి నష్టపోయిన గిరిజనులను అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అంతర్ రాష్ట్ర రహదారిగా ఉన్న ఆర్ వి నగర్ నుండి భద్రాచలం వెళ్లే ప్రధాన రహదారి ఇంత అధ్వాన్నంగా తయారవ్వడానికి పాలకులే కారణమని ఈ సందర్భంగా వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు దేశగిరి కృష్ణ పడాల్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఇంగువ రామారావు, గిరిజన సమైక్య మండల అధ్యక్షులు సతీష్, మాజీ సర్పంచ్ రాజు, శాఖ కార్యదర్శి వంతల రామారావు తదితరులు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలి

ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-మక్కువ : మన్యం జిల్లా మక్కువ మండలంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి హరికృష్ణ మాట్లాడుతూ గతంలో మక్కువ మండలానికి మూడు బస్సులు వచ్చేవి, కానీ ప్రస్తుతం రోడ్లు బాగోలేదని కారణంతో రెండు బస్సుల్ని ఆపడం జరిగిందన్నారు. ఒక్క బస్ రావడం వలన ప్రజలకు, విద్యార్థులకు చాలీచాలని ప్లేసుల్లో ఇరుక్కొని రావలసిన సందర్భం ఏర్పడుతుందని, బస్సు లేకపోవడంతో సరైన సమయానికి ఇంటికి చేరుకోలేక, సరైన సమయానికి స్కూల్‌కి వెళ్లలేక, పిల్లలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం వీలైనంత త్వరగా రోడ్లు ఏర్పాటు చేసి, బస్సు సౌకర్యం కల్పించవలసిందిగా కోరుతున్నాం. లేనియెడల భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు లోకేష్, వినయ్ కుమార్, రావణ, ప్రసాద్ గౌతమ్, విద్యార్థులు పాల్గొన్నారు.

వందేభారత్ రైలును పార్వతీపురంలో నిలుపుదల చేయాలి

డిఆర్‌ఎంకు ఎమ్మెల్యే వినతి

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్: దుర్గ్ నుంచి విశాఖ వెళ్లే వందే భారత్ రైలుని పార్వతీపురంలో నిరుపదల చేయాలని కోరుతూ ఎమ్మెల్యే విజయ్‌చంద్ర విశాఖ డిఆర్‌ఎంకు వినతిపత్రం అందజేశారు. రాయగడ విజయనగరం, విశాఖలో హాల్టులు ఉన్నాయని జిల్లా కేంద్రమైన పార్వతీపురం ప్రాంత ప్రజలకు వందేభారత్ సేవలు అవసరం ఉందని కావున పార్వతీపురంలో హాల్టు ఇవ్వాలని డిఆర్‌ఎం సౌరబ్ ప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు. విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకునివెళ్తామని డిఆర్‌ఎం తెలియజేశారు.

పెద్దగడ్డ జలాశయాన్ని కలెక్టర్ పరిశీలన

విశాలాంధ్ర-పాచిపెంట : మండలంలో గల పెద్దగెడ్డ రిజర్వాయర్ ను జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ శుక్రవారం పరిశీలించారు. రిజర్వాయర్ నీటి సామర్థ్యం ప్రస్తుత నీటి నిల్వ వివరాలను, గేట్లు, కాలువల పరిస్థితిని జల వనరుల శాఖ ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. 0.949 టీఎంసీల రిజర్వాయర్ నిల్వ సామర్థ్యం కాగా ప్రస్తుతం 0.452 టిఎంసీల నీరు ఉందని కలెక్టర్‌కు నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ రిజర్వాయరులో వాటర్ ఫ్లోటింగ్ సోలార్ ఏర్పాటు ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు. తుఫాను ప్రభావిత ప్రాంతాలలో రిజర్వాయర్‌ల స్థితిగతులను పరిశీలనకు పర్యటించడం జరిగిందన్నారు. పెద్దగెడ్డ రిజర్వాయర్ను పర్యాటకంగా, ఈ ప్రాంతాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు కార్యచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. కెనాల్‌లో నిర్వహణ, మరమత్తులను త్వరలో మ్యాచింగ్ గ్రాండ్ నిధులతో పనులు ప్రారంభించనున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కే హేమలత, జలవనరుల శాఖ కార్యనిర్వక ఇంజనీర్ ఆర్ అప్పలనాయుడు, డిఇ కనకారావు, ఏఈఈ రవికుమార్, వెంకట్, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీలో పీసా ఎన్నికలు నిర్వహించాలి : ఐటిడిఎ పీవో

విశాలాంధ్ర-సీతంపేట: మండలంలోని 41 గ్రామ పంచాయతీల్లో పీసా ఎన్నికలు నిర్వహించాలని ఐటిడిఎ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం పీసా చట్టంపై అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. ఈ సంధర్బంగా పీవో మాట్లాడుతూ ఈనెల 24 నుండి అక్టోబర్ 8వ తేదీలోపు సీతంపేట మండలంలోని 41 పంచాయతీల్లో 102 గ్రామ సభలు నిర్వహించి అధ్యక్ష, ఉపాధ్యక్షులను ఎన్నుకోవాలని అధికారులకు సూచించారు. పీసా ఎన్నికల నిర్వహణపై పంచాయతీ కార్యదర్శులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీవో చినబాబు, తహసీల్దార్ అప్పలరాజు, ఎంపీడీవో గీతాంజలి, ఆర్వోఎఫ్ఆర్ డీటీ కుమారి, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కార్పోరేట్‌కి ధీటుగా ఫలితాలు సాధించాలి

విశాలాంధ్ర-కురుపాం : కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తూ ఉత్తమ ఫలితాలు సాధించాలని తహసీల్దార్ రవణమ్మ సూచించారు. శుక్రవారం కురుపాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల యొక్క విద్యా సామర్థ్యాన్ని పరిశీలించి రికార్డులను తనిఖీలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, ఉపాధ్యాయులు విద్యార్థులను క్రమశిక్షణతో తీర్చిదిద్దాలన్నారు. పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు.అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర-వీరఘట్టం : మండలం కిమ్మి గ్రామ సర్పంచ్ జీ రామ్మోహన్ నాయుడు కుమారుడు జి జ్యోతిష్ కుమార్ జన్మదిన సందర్భంగా గ్రామ ఎంపీయుపి పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులు సర్పంచ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుల బి.అప్పలనాయుడు, బి.వాసునాయుడు, ఎం.సునీలు ఉపాధ్యాయులతోపాటు మాజీ సర్పంచి జి వెంకటరమణమూర్తి, విద్యార్థులు పాల్గొన్నారు.

'ఏకలవ్య' నిర్మాణాల పూర్తికి నిధులు మంజూరు చేయాలి

సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన్ డిమాండ్

విశాలాంధ్ర-కురుపాం/మక్కువ : మక్కువ మండలంలో ఏకలవ్య గురుకుల పాఠశాల నిర్మాణాలు పూర్తికై నిధులు మంజూరు చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన్ డిమాండ్ చేసారు. మక్కువ మండలంలో అనసభద్ర గ్రామ పరిధిలో నిర్మాణం చేపడుతున్న ఏకలవ్య గురుకుల పాఠశాలను సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గరుగుబిల్లి సూరయ్యతో కలిసి సందర్శించడం జరిగింది, అక్కడ పనిచేస్తున్నటువంటి వర్కర్లతో నిర్మాణపరమైన విషయాలు అడిగి తెలిసికోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గిరిజనులకు విద్యను అందుబాటులో తీసుకురావడానికి పార్వతీపురం మన్యం జిల్లాలో గురునాయుడుపేట, కురుపాం, అనసభద్రల మూడు ప్రాంతాల్లో ఏకలవ్య పాఠశాలలు కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మాణాలు జరుగుతున్నాయి. 2020 నుండి ఈ ప్రాజెక్ట్ మొదలు పెట్టినప్పటికి అరకొర నిధులతో ఏకలవ్య పాఠశాలల నిర్మాణాలు నత్తనడకన కొనసాగుతున్నాయన్నారు. మక్కువ మండలం అనసభద్ర ఏకలవ్య పాఠశాలలో చదవాలనుకుంటున్న విద్యార్థులు నిర్మాణం పూర్తికాకపోవడంతో డోకిశీల హాస్టల్‌లో 10వ తరగతి నుండి ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరాల తరగతులు కొనసాగుతున్నాయి. అలాగే 6వ తరగతి నుండి 9వ తరగతి వరకూ ఎర్రసామంత వలస హాస్టల్ లో క్లాసులు నిర్వహించడం జరుగుతుంది. ఆ క్లాసులు ఇరుకు గదులలో నిర్వహించడం వలన ఎక్కువ మంది గిరిజన విద్యార్థులు చదువుకు దూరంకావడం జరుగుతుందని అన్నారు, ఇప్పటికే అనసభద్ర ఏకలవ్య పాఠశాల కొంత పూర్తి అయింది, పూర్తి అయినా అనసభద్ర ఏకలవ్య పాఠశాలలో క్లాసులు నిర్వహిస్తూనే మిగతా నిర్మాణం పూర్తిచేయువచ్చని అభిప్రాయపడ్డారు. కురుపాం, గురునాయుడు పేట లలో నిర్మాణంలో ఏకలవ్య పాఠశాలలు ఇంకా ఒక రూపములోకి రాలేదని, వెంటనే కేంద్ర ప్రభుత్వ నిధులు విడుదల చేసేటట్లు, జిల్లాలో ప్రాతినిధ్యం వహిస్తున్న గిరిజన సంక్షేమ శాఖ మంత్రి వర్యులు మరియు మన రాష్ట్రములో ఉన్న అధికార పార్టీ ప్రజాపతినిధులు చొరవ తీసుకొని జిల్లాలో ఉన్న అసంపూర్తిగా ఉన్న ఏకలవ్య గురుకుల పాఠశాలలు పూర్తి చేసే విదంగా కృషి చేసి గిరిజన విద్యార్థులకు విద్యను అందుబాటులో తీసుకురావాలని అన్నారు.

వైటిసిని జాయింట్ కలెక్టర్ శోభిక సందర్శన

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం : శుక్రవారం గుమ్మలక్ష్మిపురం మండలంలో గల వైటిసి ని సందర్శించిన జాయింట్ కలెక్టర్ శోభిక. భద్రగిరి వైటిసిలో జరుగుతున్న పెయింటింగ్, మరమ్మత్తు పనులను పరిశీలించారు. వైటీసీలో ఉన్న గర్భిణీ స్త్రీల రూములను క్షుణ్ణంగా పరిశీలించారు. వైద్య పరంగా ఎటువంటి అసౌకర్యానికి గురికాకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. గర్భిణీ స్త్రీల కోసం వండిన ఆహార పదార్థాలైన అన్నం, కూరలు, రసం చూసి అసహనం వ్యక్తం చేసి, సిబ్బందిని మందలించారు. గర్భిణీలు పోషకాహార లోపానికి గురికాకుండా చూడాలని ఆదేశించారు. అనంతరం ఆఫీసు యొక్క రికార్డులను పరిశీలించి అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఆమె వెంట ఎంపీడీవో సాల్మన్ రాజ్, డిటి, ఎ. అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలను సబ్ కలెక్టర్ తనిఖీ

విశాలాంధ్ర-పాలకొండ : పాలకొండ మండలం చిన్న మంగళాపురం జిల్లా పరిషత్ పాఠశాలను శుక్రవారం సి యశ్వంత్ కుమార్ రెడ్డి తనిఖీ చేశారు తరగతి గదులు అన్ని క్షుణ్ణంగా పరిశీలన చేశారు టాయిలెట్స్ కూడా పరిశీలన చేశారు, పిల్లలకి అందిస్తున్న భోజన పథకాన్ని సక్రమంగా అమలు చేస్తున్నారా లేదా అని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు ఉపాధ్యాయులు పిల్లలకు విద్య బోధన చక్కగా నిర్వహించాలని ఆదేశించారు ఆయనతోపాటు ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

మండల స్థాయి క్రీడలు ప్రారంభం

విశాలాంధ్ర-సీతంపేట : స్థానిక గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల క్రీడా మైదానంలో ఎస్జిఎఫ్ స్కూల్ గేమ్ ఫెడరేషన్ మండల స్థాయి బాలికల క్రీడలు మంగళవారం 13 వ తేదీన అటహాసంగా ప్రారంభించబడ్డాయి. మండలంకు సంబంధించిన అన్ని బాలికల ఉన్నత పాఠశాలలో నుండి సుమారు 300 మంది బాలికలు పాల్గొని ఉన్నారు అని క్రీడల పర్యవేక్షణ అధికారి జాకోబ్ దయానంద్ తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రరావు క్రీడాకారులు ఉద్దేశించి మాట్లాడి ఉన్నారు, ఈ క్రీడలలో వ్యాయామ ఉపాధ్యాయులు వెంకట్రావు, రమణమూర్తి మల్లి, భాస్కర్ రావు, సీతంపేట కామేశ్వరి, మెన్నెలవలస కళ్యాణం శేఖర్, పెద్దపొల్ల రవి, మొదలగు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు, మరియు బాలురు మండల క్రీడలో 17. వ తేదీ నుండి జరుగును అని తెలిపారు.

కరడవలసలో కలెక్టర్ పర్యటన

విశాలాంధ్ర-సాలూరు: మండలంలో కరడవలస పంచాయతీ కేంద్రాన్ని కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్ శుక్రవారం సందర్శించారు. కరడవలసలో కంటెనర్‌లో ఏర్పాటు చేసిన గిరి ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు.గిరిజనులకు అందుతున్న వైద్యసేవల కోసం వైద్యులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని అంగన్ వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో జరిగిన గర్భిణీల సీమంతం కార్యక్రమంలో పాల్గొన్నారు. వృద్ధులతో మాట్లాడుతూ ఫించన్ అందుతున్నదా లేదా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో పలు సమస్యలను గిరిజన సంఘం నాయకులు సీదరపు అప్పారావు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఆర్డీఓ హేమలత, ఎంపిడిఓ గొల్లపల్లి పార్వతీ, సిడిపిఓ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆర్ట్స్ సంస్థ వారి జీవ ప్రాజెక్టును ప్రాజెక్ట్ అధికారి సందర్శన

విశాలాంధ్ర- సీతంపేట : ఆర్ట్స్ సంస్థ వారు నాబార్డ్ సంయుక్తంగా 30 గ్రాములు సహజ వ్యవసాయ పద్ధతులు తో సమీకృత వ్యవసాయ విధానం పై పనిచేయడం జరుగుతుంది. బూర్జిగుడ గ్రామంలో మధుసూదన్రావు అనే రైతు యొక్క వ్యవసాయ పద్ధతుల విధానాన్ని ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో ఏ విధంగా చేస్తున్నారో మరియు జీవ ప్రాజెక్ట్ ద్వారా వారికి కాటిల్ షెడ్ మరియు విత్తనాలు వారికి ఇవ్వడం జరిగింది. అలాగే పుబ్బాడ గ్రామంలో రైతులతో పిఓ యశ్వంత్ కుమార్ రెడ్డి పాల్గొని మాట్లాడడం జరిగింది. రైతు సేవ కేంద్రం గురించి తెలుసుకొని ఇంకా సహాయం చేస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాబార్డ్ డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ మేనేజర్ దినేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విధానాలతో మరియు నాటు కోళ్ల పెంపకంతో బయో రీసెర్చ్ మేనేజ్మెంట్ ద్వారా అభివృద్ధి జరగాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ డైరెక్టర్ సూక. సన్యాసిరావు మాట్లాడుతూ ఈ యొక్క ప్రాజెక్టును రైతులందరికీ అమలుపరిచే విధంగా క్షేత్రస్థాయిలో రిసోర్స్ పర్సన్ అభివృద్ధి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీఓ కోఆర్డినేటర్ బి. శంకర్రావు సీఈఓ, మన్యం సహజ ఉత్పత్తిదారులు కంపెనీ, శ్వేత, సోని,సందీప్ ఆర్ట్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలి : కమిషనర్ శ్రీనివాస్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: పాఠశాలలో చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మైస్కూల్ మైఫ్రైడ్ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక అధికారిగా మున్సిపల్ కమిషనర్ పట్టణంలోని టిఆర్ఎం ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. ఉపాధ్యాయులు పిల్లల హాజరు పట్టికను పరిశీలించారు. అనంతరం పిల్లలతో పరిచయ వేదికను ఏర్పాటుచేసి నాణ్యమైన విద్యాబోధన జరుగు విధానం కోసం అడిగి తెలుసుకున్నారు. ఏఏ సబ్జెక్టుల్లో వెనుకబడి ఉన్నారని తెలుసుకుని వాటిపై ప్రత్యేక శ్రద్ధ వహించి బాగా చదవాలని సూచించారు. వారంలో భోజనం మెనూ ప్రకారం అందిస్తున్నారో లేదా అని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వినాయక నిమజ్జనంపై ఆంక్షలు ఎందుకు?

- హిందువుల మనోభావాలను పట్టించుకోరా!
- బంగ్లాదేశ్ హిందువుల పరిస్థితి కల్పిస్తారా?
- భక్తుల మనోభావాల మేరకే గణేష్ నిమజ్జనం జరగాలి
- 18సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉన్నాను... అప్పుడు ఎటువంటి సమస్య లేదు
- అవసరమైతే పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడేవాడినిలి
- మాజీ ఉప ముఖ్యమంత్రి రాజన్న దొర

విశాలాంధ్ర:-సాలూరు :పట్టణంలో వినాయక నిమజ్జనం విషయంలో గతంలో ఎన్నడూ లేని విధంగా నేడు ఆంక్షలు విధించి హిందువుల మనోభావాలను దెబ్బతీయటం మంచి పద్ధతి కాదని, ఇది బంగ్లాదేశ్ కాదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని మాజీ ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్న దొర అన్నారు. గణపతి నవరాత్రుల పేరిట కేవలం తొమ్మిది రోజులే మండపాలు నిర్వహించి, పట్టణంలోని అన్ని వినాయకులను నిమజ్జనం చేయాలని సూచించడం సరికాదన్నారు. శుక్రవారం ఉదయం విలేఖరులతో తన నివాసం లో మాట్లాడారు. హిందూ సమాజం తమ పండగలను స్వేచ్ఛగా జరుపుకునేలా రాష్ట్ర ప్రభుత్వం చూడాలన్నారు. క్రైస్తవులు, ముస్లింల ఆచార, వ్యవహారాలకు, మత సాంప్రదాయాలకు ప్రాధాన్యత ఇచ్చినట్లే హిందువుల పండగలను కూడా స్వేచ్ఛగా జరుపుకునేందుకు వీలుగా వ్యవహరించాలని, ఎటువంటి ఆంక్షలు విధించకూడదన్నారు. పట్టణంలో చాలాచోట్ల వినాయక మంటపాలు నిర్వహించి గత ఆనవాయితీ ప్రకారం స్వామి వారి ప్రతిమలను నిమజ్జనం చేయడం జరుగుతున్నదన్నారు. కేవలం నాలుగైదు చోట్ల మాత్రమే 21రోజుల పాటు మంటపాలను నిర్వహించి గణపతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం గత మూడు దశాబ్దాలగా ఆనవాయితీగా వస్తున్నదన్నారు. అటువంటి సంప్రదాయాన్ని భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా తొమ్మిది రోజులకే నిమజ్జనం చేయాలని ఆంక్షలు విధించడం విడ్డూరంగా ఉందన్నారు. అది సరైన నిర్ణయం కాదని, హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా చర్యలు తీసుకోవడం భావ్యం కాదన్నారు. 18సంవత్సరాల పాటు తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఇటువంటి పరిస్థితి రాలేదు, రానివ్వలేదన్నారు. 2014-19 మధ్య కాలంలో రాష్ట్రంలో తెదేపా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ సాలూరులో విపక్ష ఎమ్మెల్యేగా తానే ఉన్నానన్నారు. అప్పుడు కూడా హిందూ పండుగలను స్వేచ్ఛగా, వారి మనోభావాలకు అనుగుణంగా జరుపుకునేందుకు పోలీసులతో మాట్లాడి ఏర్పాటు చేసేవాడినని గుర్తు చేసారు. గత ప్రభుత్వంలో తాను మంత్రిగా ఉన్నప్పుడు జిల్లా ఎస్పీ, డిఐజీలు తొమ్మిదో రోజున నిమజ్జనాలు జరిగేలా చర్యలు తీసుకుంటాం, తమకు సహకరించమని కోరగా తాను అంగీకరించ లేదని, అనాధిగా వస్తున్న మత సాంప్రదాయాలను, ఆచార వ్యవహారాలకు భిన్నంగా ఏమీ చేయవద్దని సూచించానన్నారు. అవసరం అయితే మంటపాల వద్ద పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేయాలని చెప్పేవాడినన్నారు. దీనితో ఎప్పటిలాగానే వినాయక మంటపాల నిర్వహణ, నిమజ్జనం ఘనంగా నిర్వహించారన్నారు. ఈ ఏడాది కూడా ఆయా మంటపాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి హిందువుల మనోభావాలకు తగ్గట్టుగా నిమజ్జనం జరుపుకునేందుకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేసారు. అలాగే ఇది బంగ్లాదేశ్ కాదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే మారినంత మాత్రాన వ్యవస్థ మారదన్నారు. వ్యవస్థలను ప్రభావితం చేసి, హిందువులను అవస్థల పాలు చేయవద్దని హితవు పలికారు. హిందువుల సంఘటితానికి ప్రతీకగా నిలిచే గణేష్ నిమజ్జనానికి ప్రభుత్వం, పోలీసులు సహకరించాలని కోరుతున్నా నన్నారు. అలాగే గత 18ఏళ్లుగా లేని ఇబ్బంది ఈ ఏడాది రావడానికి గల కారణాలను ప్రజలు గుర్తించాలన్నారు.

సీతారాం ఏచూరికి సిపిఐ ఘన నివాళి

విశాలాంధ్ర-పాడేరు : సిపిఎం పార్టీ ప్రధాన కార్యదర్శి సీతారం ఏచూరికి అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు, సిపిఐ పార్టీ కార్యాలయంలో ఘన నివాళులు సీపీఐ నాయకులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కూడా రాధాకృష్ణ మాట్లాడుతూ: సీతారాం ఏచూరి మరణం వామపక్ష ఉద్యమానికి తీరని లోటు అని నిత్యం బడుగు బలహీన పేద ప్రజల కోసం ఈ దేశం కోసం పరితపించే గొప్ప మహానుభావుడిని కమ్యూనిస్టులు కోల్పోవడం జరిగిందని, వారున్నారు.సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి కమ్యూనిస్టు ఉద్యమంలో చెరగని ముద్ర వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వంతాల కృష్ణ, ఎస్ భవాని జయంతి, సరిత భాయ్, బాలరాజు, పి పెద్దబాబు, తదితరులు పాల్గొన్నారు.

సీలింగ్ ఫ్యాన్‌లను కలెక్టరు వితరణ

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: జిల్లాలో పలు వసతి గృహాలకు కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ సీలింగ్ ఫ్యాన్‌లను వితరణగా అందించారు. వసతి గృహాల్లో విద్యార్థులకు పలు వసతి సౌకర్యాలు కల్పించుటకు సామాజిక బాధ్యతగా ముందుకు రావాలని పలు సంస్థలను విజ్ఞప్తి చేసిన కలెక్టర్, "నేను 20 సీలింగ్ ఫ్యాన్ లను సొంతంగా వితరణ ఇస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. అందులో భాగంగా కొద్ది రోజులలోనే జిల్లాలోని పోస్ట్, ప్రిమెట్రిక్ వసతి గృహాలకు సొంత డబ్బులు ఖర్చుపెట్టి రెండు చెప్పున ఇరవై సీలింగ్ ఫ్యాన్‌లను కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. కలెక్టర్ కార్యాలయ చాంబర్లో వసతి గృహాల సంక్షేమ అధికారులకు గురువారం తన చేతుల మీదుగా సీలింగ్ ఫ్యాన్ లను పంపిణీ చేశారు. నాలుగు ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాలకు 8 సీలింగ్ ఫ్యాన్‌లు, 6 ప్రభుత్వ వెనుకబడిన వసతి గృహాలకు 12 వెరసి మొత్తం 20 సీలింగ్ ఫ్యాన్ లను అందజేశారు. ఇటీవల మున్సిపల్ గ్రంథాలయానికి పోటీ పరిక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థుల కోసం తన వంతుగా పుస్తకాలను కలెక్టర్ అందజేసిన విషయం విదితమే.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక స్పృహతో మరి కొందరు సాయం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కలెక్టర్ స్పందిస్తూ సొంత ఖర్చులతో వసతి గృహాల విద్యార్థులకు సీలింగ్ ఫ్యాన్‌లు సమకూర్చడం అభినందనీయమని అధికారులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారిత అధికారి ఎం.డి. గయాజుద్దీన్, వెనుకబడిన తరగతుల సంక్షేమ సాధికారిత అధికారి ఎస్.కృష్ణ, వసతిగృహాల సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

భూములకు ఇళ్ల పట్టాలు సాగు పట్టాలు ఇవ్వాలి

తూరుమామిడి జగనన్న కాలనీ ఇళ్ల స్థలాల్లో చేసిన అక్రమాలపై దర్యాప్తు చేసి అధికారులను సస్పెండ్ చేయాలి

విశాలాంధ్ర-మక్కువ : మండలంలో పేదల అనుభవంలో ఉన్న భూములకు ఇళ్ల పట్టాలు సాగు పట్టాలు ఇవ్వాలని తూరుమామిడి జగనన్న కాలనీ ఇళ్ల స్థలాల్లో చేసిన అక్రమాలపై దర్యాప్తు చేసి అధికారులను సస్పెండ్ చేయాలని, భూమి హక్కు దారులుకు ఆపజెప్పాలని హక్కుదారులు లేని భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని, సర్పంచ్ నుండి డబ్బు రికవరీ చేయాలని, సర్పంచ్ పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని గిరిజనులకు పోడు పట్టాలివ్వాలని డిమాండ్ చేస్తూ మక్కువ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మజ్జి గౌరమ్మ గుడి నుంచి చాకలి వీధి మీదుగా బజారు మీదుగా మెయిన్ రోడ్డు మీదుగా ర్యాలీ చేసి తహసిల్దార్ ఆఫీస్ వద్ద ధర్నా చేయడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు దడాల సుబ్బారావు మాట్లాడుతూ పేదలు భూములు మక్కువ మండలంలో అనేకమంది పెత్తందారులు అన్యాక్రాంతం చేశారని వాటిని వెంటనే తీసుకొని వైయస్సార్ పార్టీ చేసిన అమెండ్మెంట్ ప్రకారం తిరిగి పట్టాదారులకు ఇవ్వాలని లేదా పట్టాదారు లేకపోతే పిఓటి బుక్ చేసి పేదలకు పంచాలని డిమాండ్ చేశారు అలాగే భూకబ్జా దారులు మక్కువ మండలంలో చెరువులను కబ్జా చేసి హోటల్లు బిల్డింగులు మందుల షాపులు కిరాణా షాపులు నిర్మించారని వాటిపై ముందు చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ని డిమాండ్ చేశారు అంతేకానీ పేదలు కట్టుకున్న ఇల్లును పీకేస్తామంటే ఊరుకునేది లేదని తాసిల్దార్ ఇబ్రహీంకు హెచ్చరించారు అదే జరిగితే ఉద్యమాన్ని జిల్లావ్యాప్తం చేస్తామని పెత్తందారు లకు వూడిగం చేయడానికి రెవెన్యూ అధికారులు ఉన్నారా అని అన్నారు అలాగే కొండపోడు చేస్తున్న గిరిజనులకు అటవీ హక్కుల చట్టం ప్రకారం పోడు పట్టా పది ఎకరాల వరకు ఒక కుటుంబానికి ఇవ్వాలని ఉందని కానీ రెవిన్యూ అధికారులు పాతిక సెంట్లు 50 సెంట్లు ఇచ్చి చేతులు దులుపుకున్నారని దీన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించమని రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున గిరిజనులను కదిలించి ఆందోళన ఉధృతం చేసి 10 ఎకరాల వరకు పట్టా కోసం పోరాడుతామని అన్నారు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొల్లి గంగనాయుడు విఇందిరా మాట్లాడుతూ మండలంలో ఇతర జిల్లాల నుండి వచ్చిన పెత్తందారులు స్థానికంగా ఉన్న పెత్తందారులు పేదల భూములు అన్యాక్రాంతం చేసి పేదలపై దౌర్జన్యం చేస్తున్నారని తాసిల్దార్ ఇప్పటికైనా మండలంలో ఉన్న అసైన్డ్ భూములు లిస్టు 22 ఏ భూములు లిస్టు బహిరంగ పర్చి పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు, పేదలు సాగు చేస్తున్న భూములు కు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కోరాడ ఈశ్వరరావు మండల కార్యదర్శి ప్రభాకర్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఈశ్వరరావు గిరిజనులు పేదలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సీతారాం ఏచూరికి ఘన నివాళి

విశాలాంధ్ర-దుంబ్రిగుడ : అనారోగ్యంతో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచిన సిపిఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరికి స్థానిక మండల అపార్టీ నాయకులు శుక్రవారం ఘనంగా నివాళులు అర్పించారు. అరుకు సంతబయలులోనీ సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలదండ వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఎస్. బి.పోతురాజు మాట్లాడుతూ సీతారం ఏచూరి కార్మిక,కర్షక,రైతుల బడుగు బలహీన వర్గాల గుండెచప్పుడు అని చెప్పారు. 2005 నుంచి 2017 వరకు పార్లమెంట్ రాజ్యసభ సభ్యుడిగా ఉంటూ దేశంలోని సామాన్య, పేద ప్రజల గుండె చప్పుడు గా నిలిచారన్నారు. విద్యార్థి సంఘం నుంచి జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎదిగారని చెప్పారు. సీతారాం ఏచూరి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గసభ పంచాయతీ సర్పంచ్ పి సునీత, మాజీ సర్పంచ్ పి సురేష్ కుమార్, సిపిఎం నాయకులు టి.సూర్యనారాయణ, వార్డు సభ్యులు పి.సత్యనారాయణ, గోపాల్, మత్తు, రామచందర్, మోహన్ దాస్, ధర్మరావు తదితరులు పాల్గొన్నారు.

సంతలో పేరుకుపోయిన అపారిశుధ్యం

పట్టించుకోని పంచాయతీ అధికారులు

విశాలాంధ్ర-దుంబ్రిగుడ: మండలంలోని అరకు వారపు సంతలో చెత్తచెదారం పేరుకు పోయి ఉండడంతో అపరిశుధ్యంగా దర్శనమిస్తుంది. అపరిశుధ్యాన్ని బోధించాల్సిన అధికారులు పట్టించుకోవడంలేదని గిరిజనులు అంటున్నారు. దీంతో సంతకు వచ్చిన గిరిజనులు పలు ఇబ్బందులు పడుతున్నారు. వారపు సంతలోని సంత షెడ్డు పరిసరాల్లో ప్లాస్టిక్ బాటిల్లు, కవర్లుపెరిగిపోయి ఉండగా, ఇటీవల కురిసిన వర్షాల కారణంగా అక్కడ వర్షపు నీరు నిల్వ ఉండడంతో ప్లాస్టిక్ బాటిళ్లు, కవర్లతో అపరిశుధ్యంగా మారింది. దీంతో సంత షెడ్లు పరిసరాల్లో కూరగాయలు విక్రయించడానికి, నిత్యవసర సరుకులు కొనుగోలు చేయడానికి వెళ్లిన గిరిజనులు ఇబ్బందులు పడక తప్పడం లేదు. వారపు సంత జరిగిన తర్వాత ఎప్పటికప్పుడు పంచాయతీ అధికారులు చెత్త చెత్తనాన్ని తొలగించి క్లీన్ చేయాల్సి ఉంది. కానీ ఇటీవల కురిసిన వర్షాల కారణంగా అటువంటి పనులు చేకపోవడంతో ప్రస్తుతం వారపు సంత లోపల అడుగు వేసి అడుగు తీసే పరిస్థితి లేకుండా అపరిశుధ్యంగా ఉంది. పంచాయతీ అధికారులు స్పందించి వారపు సంతలో పెరుకుపోయిన అపరిశుధ్యన్ని నిర్మూలించేందుకు పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని గిరిజనులు కోరుతున్నారు.

గంజాయి సాగు మానండి... రాజ్మా సాగుతో గౌరవంగా జీవించండి

- మార్కెట్లో మంచి ధర పలికే రాజ్మా సాగుతోనే రైతులకు గౌరవం
- కేసులలో ఇరికించే గంజాయి సాగు వద్దు
- కిటుముల సర్పంచు రమణమ్మ

విశాలాంధ్ర-చింతపల్లి : మార్కెట్లో మంచి ధర పలికే రాజ్మా చిక్కుళ్ళ సాగుతోనే గిరిరైతులు ఆర్థికంగా లాభపడాలని కిటుముల సర్పంచ్ గేమ్మెల రమణమ్మ అన్నారు. ఆపంచాయతీ అగ్రికల్చర్ అసిస్టెంట్ శ్రీరామ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాజ్మా విత్తనాల పంపిణీ కార్యక్రమానికి ఆ పంచాయతీ ఎంపీటీసీ సభ్యురాలు వనుము పద్మతో కలసి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆమె రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ మన్య ప్రాంతంలో సాగయ్యే సేంద్రీయ ఉత్పత్తులకు బహిరంగ మార్కెట్లో గుర్తింపు ఉండడమే గాక మంచి ధర పలుకుతుందన్నారు. ఈ క్రమంలోనే గతంలో రాజ్మా సాగుతో అనేకమంది రైతులు అధిక లాభాలు అర్జించిన విషయం తెలిసిందే అన్నారు. ఈ క్రమంలో మైదాన ప్రాంతం నుండి వచ్చిన అక్రమ వ్యాపారులు అమాయక గిరిజనుల చేత గంజాయి సాగు చేయించడమే గాక రవాణాకు కూడా వారిని ఉపయోగించుకునే వారన్నారు. ఈ దశలో అమాయక గిరిజనులు పోలీసులకు చిక్కే వారన్నారు. ఇటువంటి మత్తుపదార్థాల సాగుకు దూరంగా ఉండాలని, గంజాయి సాగు, రవాణాలు చేయవద్దని ప్రభుత్వం నిబంధన విధించడంతోపాటు వివిధ శాఖల సహకారంతో గంజాయి వనాలను ధ్వంసం చేసిన పరిస్థితులు ఉన్నాయన్నారు. ప్రభుత్వం అందించే రాజ్మా చిక్కుళ్ల సాగును చేపట్టి రైతులు ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్నారు. పంచాయతీలోని ప్రజలంతా అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలన్నారు. చిరుధాన్యాలకు మార్కెట్లో అధిక లాభాలు ఉన్నాయన్నారు. ఇటువంటి వాటి సాగువలన గౌరవంగా జీవించే అవకాశం ఉందన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు సాగు వలన వ్యాపారులు తప్ప రైతులు ఆర్థికంగా స్థిరపడింది లేదన్నారు. పోలీసులకు పట్టుబడితే చట్టపరంగా జైలుశిక్ష అనుభవించడమే కాకుండా కుటుంబాన్ని చిన్నా భిన్నం కావడంతోపాటు సమాజంలో చిన్నచూపు చూడబడతామన్నారు. మత్తు పదార్థాలు యువత భవిష్యత్తుకు చేటు అని ఈ సందర్భంగా ఆమె అభిప్రాయం చేశారు. కార్యక్రమంలో వైకాపా సీనియర్ నాయకులు వనము పోతురాజు, సన్యాసిరావు, లోవరాజు, కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

చెక్ పోస్టును కలెక్టర్ పరిశీలన

విశాలాంధ్ర-పాచిపెంట : ఆంధ్ర, ఒడిస్సా సరిహద్దులో పి. కోనవలస వద్ద గల చెక్ పోస్ట్ ను జిల్లా కలెక్టరు ఏ.శ్యామ్‌ప్రసాద్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. అంతరాష్ట్ర చెక్ పోస్టు కావడంతో వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, విధులను అప్రమత్తంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. వాహనాల తనిఖీ, సిబ్బంది హాజరు రిజిస్టరులను జిల్లా కలెక్టరు పరిశీలించారు. ఇప్పటివరకు నమోదయిన కేసులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. చెక్‌పోస్ట్ వద్ద ఏర్పాటుచేసిన సిసి కెమెరాల నిఘాను పరిశీలించారు.

వరద బాధితులను అన్నివిధాలుగా ఆదుకోవాలి : ఏఐకెఎంఎస్

విశాలాంధ్ర-గంగవరం : తుఫాను బీభత్సాల వల్ల నష్టపోయిన బాధితులను అన్ని విధాలుగా ఆదుకోవాలని అఖిలభారత రైతు కూలీ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఎండపల్లి గ్రామంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాగంగవరం, అడ్డతీగల మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశం ఎం అబ్బాయి రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి కుంజ దూలయ్య, కత్తుల బాల్ రెడ్డి మాట్లాడుతూ కృష్ణ, గోదావరి వరదుల వల్ల ఏర్పడ్డ ముంపు సందర్భంగా ఎన్నడూ లేనంతనష్టం జరిగిందన్నారు. వర్ష బాధితులు కట్టు బట్టలతో మిగిలారన్నారు. విజయవాడలో బాధితులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాలుగా ఆదుకోవడం స్వాగతించదగ్గ విషయమేనని ఏ విధంగా పోలవరం ప్రాజెక్టు బాధితులను కూడా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తుఫాను బీభత్సాలకు మృతి చెందిన ప్రతి ఒక్కరికి 10 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం పెంచాలన్నారు అలాగే వ్యవసాయ రుణాలు, డ్వాక్రా రుణాలురద్దు చేయాలన్నారు. కొత్తగా రుణాలు అందించాలన్నారు. అపరాల విత్తనాలు అందించాలన్నారు. ఉచితంగా పంటల భీమా వర్తింపజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తొలిత సిపిఎం అగ్రనేత మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో రోలు పల్లి నూకారెడ్డి, కో టం సత్యవతి, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా ఉంటే ఉపేక్షించేది లేదు : కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు: మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక వెబ్సైటును పరిశీలించి సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం ఐటిడి ఏ కార్యాలయంలో ఐటిడి ఏ పి. ఓ వి. అభిషేక్ తో కలిసి మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించి అర్జీదారుల నుండి 89 వినతి పత్రాలను స్వీకరించారు. ప్రతీ రోజు అధికారులు ఉదయం సాయంత్రం పి. జి. ఆర్. ఎస్. వెబ్సైట్ను సందర్శించి ఫిర్యాదులను పరిశీలించాలని ఆదేశించారు. దుంబ్రిగుడ మండలం పోతంగి సర్పంచ్ వంతల వెంకటరావు చాపరాయి గెడ్డపైన, కోసంగి గెడ్డపై చెంపపట్టి వద్ద వంతెనల నిర్మాణాలు చేపట్టాలని వినతి పత్రం సమర్పించారు. పాడేరు మండలం లగిశపల్లి గ్రామస్తులు అడపా కాంతమ్మ, మసాడ బాలమ్మి, ఎం.నాగరాజు తదితరులు కాఫీ బోర్డు నుండి సిమెంటు కల్లాలు మంజూరు చేయడానికి పొజీషన్ సర్టిఫికేట్లు జారీ చేయాలని కోరారు. జి. మాడుగుల మండలం పెదలువ్వాసింగ్ సెగ్మెంటు ఎం.పి.టి.సి గబ్బడి సన్యాతి దొర బొండ పల్లి గ్రామం బిటి రోడ్డు నుండి అలగల గ్రామం వరకు బిటి రోడ్డు నిర్మించాలని వినతిపత్రం సమర్పించారు. జి. మాడుగుల మండలం పాలమామిడి సర్పంచ్ సురభంగి రామకృష్ణ, వల్లంగుల గ్రామానికి రహదారి కల్వర్టు నిర్మించాలని వినతిపత్రంలో కోరారు. హుకుంపేట బూర్జ సెగ్మెంటు ఎంపిటిసి బూర్జ గ్రామం నుండి జాకర వలస మీదగా సొంటరిపాడు వరకు 6 కిలో మీటర్ల రోడ్డు నిర్మించాలని కోరారు. చింతపల్లి మండలం బలపం పంచాయతీ జోహారు గ్రామస్తులు కె.రామారావు, వి.నాగరాజు తదితరులు కోరుకొండ ఆర్ అండ్ బి రోడ్డు నుండి జోహారు గ్రామం వరకు 6 కిలోమీటర్ల రోడ్డు నిర్మించాలని వినతి పత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. బి.పద్మావతి, ఎస్డీసి వివి ఎస్. శర్మ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. జమాల్ భాషా, గిరిజన సంక్షేమ శాఖ ఇ ఇ లు కె. వేణుగోపాల్, డి.వి.ఆర్ఎం. రాజు, డి. పి. ఓ కొండల రావు, గిరిజన సంక్షేమ శాఖ డి.డి. ఐ. కొండల రావు, ఐసిడి ఎస్ పి.డి. సూర్యలక్ష్మి, డి. ఆర్. డి. ఏ పి.డి వి. మురళి, ఐటిడి ఏ పరిపాలనాధికారి ఎం. హేమలత, డివిజనల్ పంచాయతీ అధికారి పి. ఎస్. కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలను మండల ప్రత్యేక అధికారి పరిశీలన

విశాలాంధ్ర-మక్కువ : మండలం సన్యాసిరాజపురం ప్రాథమిక పాఠశాలను మక్కువ మండల ప్రత్యేక అధికారి అశోక్ కుమార్ మండల పరిషత్తు అధికారి పరిశీలించి సూర్యనారాయణ మండల విద్యాశాఖ అధికారి 1 పెంట సత్యనారాయణ సందర్శించి విద్యార్థులతో కలిసి డొక్కా సీతమ్మ పీఎం పోషన్ పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోలినాయుడు మాస్టారు మరియు ఇతర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

గత వైఎస్సార్ ప్రభుత్వ నిర్వాకం...

నిధుల కొరతతో అసంపూర్తిగా మిగిలిన కళాశాల భవనం

విశాలాంధ్ర-దేవీపట్నం : గత ప్రభుత్వ నిర్వాకం అరకొర నిధులతో అప్పగించిన పనులు పూర్తి చేయలేక కాంట్రాక్టర్ చేపట్టిన పనులు అసంపూర్తిగా మిగిలిపోవటంతో సంబంధిత కళాశాల విద్యార్థిని విద్యార్థులు నిలువ నీడ లేక అవస్థలుపడుతున్నారు. దేవీపట్నం మండలం ఇందకూరుపేటలో జూనియర్ కళాశాల భవనం కోసం వైస్సార్ ప్రభుత్వం నిధులు మంజూరు పనులను అదే పార్టీకి చెందిన అసామీ కి పనులను అప్పగించింది. అప్పటి ప్రభుత్వ నిర్వాకం అర్భాటంగా చేపట్టిన ఏ పనైనా ఏ పథకం అయినా అరకొర నిధులు మంజూరు చేసి పనులను సగంలోనే నిలిపేసిన ఘనతను మూట గట్టుకున్న ఘనత ను మూట గట్టుకుందని పలువురు విమర్శిస్తున్నారు. 2021లో ప్రవేట్ భవనాల్లో ఆర్భాటంగా ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలు కు రంగులు వేసిన వాళ్లకు సొమ్ములు ఎగ్గొట్టి వాళ్ళ ఉసురును సైతం వైసీపీ ప్రభుత్వంమూటగట్టుకుంది. వీరందరి ఆశీస్సులే డిపాజిట్ లేకుండా పోయిందనే విమర్శలు కూడా విన్పిస్తున్నాయి. బాగున్నా బిల్డింగ్‌లకు రంగులు వేయించి తన అనుయాయులకు మేలు చేయించిన జగన్ కొన్నింట సంక్షేమ పనులకు తూట్లు పొడిశారని గుసగుసలు విన్పిస్తున్నాయి. ఈ బిల్డింగ్ ఎప్పటికి పూర్తి అవుతుందో తెలియని పరిస్థితి పలువురు లో నెలకొంది.

నల్ల బ్యాడ్జీలతో స్టాఫ్ నర్సులు నిరసన

విశాలాంధ్ర-బెలగాం : గత 15 సంవత్సరాలుగా కాంట్రాక్ట్ ప్రాతిపదికన పనిచేస్తున్న తమ ఉద్యోగాలను రెగ్యులర్ చేయకుండా కొత్తగా రిక్రూట్‌మెంట్ చేపట్టడంపై కాంట్రాక్టు స్టాఫ్ నర్సులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ పార్వతీపురం మన్యం జిల్లా ఆసుపత్రి ఆవరణలో మూడవ రోజు శుక్రవారం నల్ల బేడ్జీలు ధరించి తమ ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలంటూ నినాదాలు చేస్తూ నిరసన తెలియజేశారు. ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 115 ద్వారా తమకు అన్యాయం జరుగుతుందని, సచివాలయాలలో పని చేస్తున్న ఎఎన్ఎం లకు శిక్షణ ఇచ్చి స్టాఫ్ నర్సులుగా ఉద్యోగోన్నతి కల్పించాలనికోవడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా ఆసుపత్రి ముందు మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సుల అసోషియేషన్ నాయకులు మాట్లాడుతూ గత 15, 16 సంవత్సరాల నుంచి రెగ్యూలర్ ఉద్యోగులతో సమానంగా విధులు నిర్వహిస్తున్నా తమ పట్ల చిన్నచూపు చూస్తున్నారని, 2011నుండి రెగ్యులర్ స్టాఫ్ నర్సుల పోస్టుల ఖాళీలను భర్తీ చేయకుండా కాంట్రాక్టు నర్సులతో విధులు నిర్వహిస్తున్నారని విమర్శించారు. గత 10 సంవత్సరాలుగా అన్ని రకాల సూపర్ స్పెషలిటీ, కోవిడ్ -19 వంటి విధులు అతి తక్కువ వేతనంతో ఎటువంటి అలవెన్స్ లు లేకుండా పని చేస్తున్నామన్నారు. మూడున్నరేళ్ల జిఎన్ఎం కోర్సు, నాలుగేళ్ల బిఎస్సి నర్సింగ్ కోర్సులు చదివి కొంతకాలంగా ప్రభుత్వాసుపత్రిలో సేవలు చేస్తున్నామని, ఇప్పుడు తమను కాదని సెకెండ్ ఎఎన్ఎంలను స్టాఫ్ నర్సులుగా నియమించేందుకు జీవో.115 ఇవ్వడం అన్యాయమని, చిన్న చదువులు చదివిన వారికి పెద్ద ఉద్యోగాలు ఎలా ఇస్తారని, కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగాల్లో ప్రస్తుతం చేస్తున్న వారందరినీ రెగ్యులర్ చేశాకే మిగతా వారికి అవకాశం కల్పించాలని, ప్రభుత్వానికి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా తమను పట్టించుకోవడం లేదని, జీవో నెంబర్ 115ని రద్దు చేసేవరకు తాము నిరసన కొనసాగిస్తామని అవసరమైతే తమ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని అన్నారు. ఇప్పటికైనా తమ బాధల్ని అర్థం చేసుకుని తమ ఉద్యోగాలను రెగ్యూలర్ చేయాలని విజ్ఞప్తి చేశారు. రెగ్యులర్ స్టాఫ్ నర్సుల యూనియన్ నాయకులు విపి చంద్రసాయి, ప్రేమ, కరుణశ్రీ కార్యక్రమంలో పాల్గొని సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సులు జి. శైలజ, పి. భారతి, పి.లక్ష్మి, అనుశ్రీ, ఎ. నీలిమ, సిహెచ్ రమణమూర్తి, ఎస్. నారాయణరావు, కె. అరుణ, రాములమ్మ, సంధ్య మిగిలిన కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సులు పాల్గొన్నారు.

నేరాలపై అవగాహన

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ మెయిన్ రోడ్డులో రద్దిగా ఉండే ప్రదేశాలలో పార్వతీపురం సెంట్రల్ క్రైమ్ స్టేషన్ పోలీసుల ఆధ్వర్యంలో నేరముల గురించి అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. జిల్లాఎస్పీ మాధవ్ రెడ్డి ఆదేశముల ప్రకారము, పార్వతీపురం అదనపు ఎస్పీ డా.ఓ.దిలీప్ కిరణ్ పర్యవేక్షణలో సైబర్ నేరములు, చెయిన్ స్నాచింగ్ లు మరియు తాళం వేసిన ఇళ్లలో దొంగతనములు జరగకుండా ఉండుట గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.ప్రజలెవ్వరూ గుర్తు తెలియని వ్యక్తుల ఫోన్ కాల్స్ కి రెస్పాన్స్ ఇవ్వరాదనీ, ఓటీపీ లు ఇతరులకు చెప్పరాదని, తాళం వేసిన ఇళ్లలో డబ్బులు, బంగారం మరియు విలువైన వస్తువులు ఉంచరాదని, దొంగతనాలు జరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, పోలీస్‌లకు సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమం లో పార్వతీపురం సిసిఎస్ క్రైమ్ ఎస్సై పి.తిరుపతిరావు సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి : జాయింటు కలెక్టరు శోభిక



విశాలాంధ్ర-బెలగాం : పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని జాయింటు కలెక్టరు ఎస్ఎస్ శోభిక తెలిపారు. "మై స్కూల్ మై ప్రైడ్" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను జాయింటు కలెక్టరు సందర్శించారు. విద్యార్థినులు చక్కగా చదువుకొని మంచి మార్కులు సాధించాలని, ఉన్నత చదువులతో మంచి స్థాయికి చేరాలని తెలిపారు. సిలబస్ లో అనుమానాలుంటే వెంటనే ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. పాఠశాలలో సౌకర్యాలు గూర్చి అడిగి తెలుసుకున్నారు. యిబ్బందులు ఉంటే తెలియజేయాలని, ప్రతిరోజూ విధిగా స్కూలు రావాలని తెలిపారు. విద్యాబోధన, సిలబస్ గూర్చి ఉపాధ్యాయులతో చర్చించారు. ప్రతివిద్యార్థి సక్రమగా హాజరు, చక్కని నాణ్యమైన విద్యాబోధన, మంచి మార్కులు సాధన లక్ష్యాలుగా పనిచేయాలన్నారు. ఇటీవల జరిగిన సమ్మెటివ్ పరీక్షలను ఆధారంగా చేసుకొని విద్యార్థులు ఏ అంశంలో వెనుకబడి ఉన్నారో పరిశీలించాలని, అందులో వారు మెరుగైన ఫలితాలు సాధించుటకు అవసరమైతే అదనపు తరగతులు నిర్వహించాలని తెలిపారు. విద్యార్థులు-ఉపాధ్యాయుల మధ్య మంచి సంబంధాలు ఏర్పాటు చేయాలని తద్వారా విద్యార్థులు వారి సందేహాలను వెంటనే పరిష్కరించుకోగలరని చెప్పారు. ప్రతి సబ్జెక్టుకు ఉపాధ్యాయుడు ఉండేలా చర్యలు తీసుకోవాలని, షెడ్యూల్డ్ ప్రకారం సిలబస్ పూర్తిచేయాలని తెలిపారు.

పోషకాహారంపై అవగాహనపరచాలి : తహసిల్దార్

విశాలాంధ్ర-గంగవరం : పోషకాహారం ప్రాముఖ్యతను తల్లులకు, గర్భిణీలకు అవగాహన పరచాలని తాసిల్దారు సిహెచ్ శ్రీనివాసరావు ఉన్నారు. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో సెక్టార్ పరిధిలో సూపర్వైజర్ టి సత్యవతి ఆధ్వర్యంలో పోషణ్ మహా కార్యక్రమం నిర్వహించడం జరిగింది జరిగింది. ఈ సందర్భంగా సిడిపిఓ లక్ష్మి మాట్లాడుతూ పోషకాహారం లోపం వల్ల కలిగి అనర్ధాలను వివరించారు. చిరుధాన్యాల ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా ఫుడ్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి మల్లేశ్వర రావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ భావన ఏఎస్ఐ. రాంబాబు , తల్లులు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏయూలో ఎంఏ హిందీలో ప్రవేశాలు పొందిన విద్వాన్ విద్యార్థులు

విశాలాంధ్ర-డుంబ్రిగుడ : హిందీ ప్రచార సభ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన హిందీ విద్వాన్ డిగ్రీ ఉత్తీర్ణులైన ఏఎస్ఆర్ జిల్లాకు చెందిన పలువురు విద్యార్థులు ఆంధ్ర విశ్వవిద్యాలయంలో రెగ్యులర్ ఎంఏ హిందీ ప్రవేశాలు సాధించినట్లు ప్రచార సభ ఐటీడీఏ కన్వీనర్ శెట్టి.సూరిబాబు తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పీజీ సెట్ ఎంట్రన్స్ పరీక్ష రాసి ఉత్తీర్ణులైన స్థానిక హిందీ విద్వాన్ విద్యార్థులు శెట్టి కిరణ్మయి, భూలక్ష్మి, లక్ష్మణరావు, రమేష్ బాబు తో పాటు పలువురు విద్యార్థులు ఎంఏ హిందీ ప్రవేశాలు సాధించినట్లు చెప్పారు. విద్యార్థులను ఏయూ ఆర్ట్స్ విభాగం ప్రిన్సిపాల్ అభినందించిన్నట్లు ఆయన తెలిపారు.

40 మందిపై బైండ్ ఓవర్ కేసులు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: పట్టణంలో 40 మందిపై బైండ్ ఓవర్ కేసులు నమోదు చేసి పార్వతీపురం తహసిల్దార్ వద్ద హాజరు పరిచి సత్ప్రవర్తనతో వుండేందుకు గాను ఆదేశాలు జారీ చేయడమైనదని పట్టణ ఎస్ఐ సంతోషిని తెలిపారు. బైండ్ ఓవర్ ఉత్తర్వులు ఉల్లంఘించి ప్రవర్తిస్తే వారిపై 2 లక్షలు జరిమానా విధిస్తూ అంతేకాకుండా చట్ట విరుద్ధ పనులు చేసేవారిగా గుర్తిస్తూ తదుపరి చర్యలు తీసుకోబడతాయి అని హెచ్చరించారు. వీరంతా పట్టణ పరిధిలో నాటు సారా అమ్మకాలు చేసేవారు, వినాయక చవితి ఉత్సవాలు సందర్భంగా పాత కేసులలో గొడవలుకు కారకులు మరియు శాంతి భద్రత లకు విఘాతం కలిగించే వారిగా గుర్తించడమైనది. ఈ సందర్భంగా పార్వతీపురం పట్టణ సీఐ ఎమ్మార్వో 40 మందికి తగు సూచనలు, హెచ్చరికలు జారీచేశారన్నారు. రాబోయే వినాయక నిమజ్జనం సందర్భంగా ఎటువంటి అల్లర్లు సృష్టించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

డుంబ్రిగూడ ఎస్ఐగా పాపినాయుడు

విశాలాంధ్ర-డుంబ్రిగుడ : స్థానిక మండల నూతన ఎస్సైగా కెల్లా పాపి నాయుడు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అనకాపల్లి జిల్లా ఎలమంచిలిలో ఎస్సైగా పనిచేస్తూ బదిలీపై ఇక్కడ వచ్చారు. ఇక్కడి మండలంలో పనిచేస్తున్న ఎస్ఐ సంతోష్ కుమార్ అనకాపల్లి జిల్లాలో బదిలీ అయ్యారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎస్సై పాపినాయుడు మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని ఆయన చెప్పారు.

వరద బాధితుల సహాయార్థం టిఆర్ఎఫ్ ఆధ్వర్యంలో బియ్యం తరలింపు

విశాలాంధ్ర-కురుపాం : ఇటవల విజయవాడ వరదల ప్రాంతంలో ప్రజలు పడుతున్నా ఇబ్బందులు గ్రహించి పార్వతిపురం మన్యం జిల్లా కురుపాం మండలం తూర్పు ముఠా ప్రాంతంలో నాయకులు, ప్రజలు సొంతగా బియ్యం సేకరణ చేసి జిల్లా కలెక్టర్ ఎం.శ్యాం ప్రసాద్ చేతుల మీదగా ఈరోజు విజయవాడ బియ్యం పంపించేందుకు సిద్ధం చేశారు. ఈ కార్యక్రమంలో నీలకంఠాపురం సబ్ ఇన్స్పెక్టర్ నీలకంఠరావు, ట్రైబల్ రైట్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు ఐ.రామకృష్ణ, మొదంకల్లు సర్పంచ్ గౌరీ శంకర్, నీలకంఠాపురం సర్పంచ్ మన్మథరావు, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి శంకర్, బెహరా ప్రదీప్, లాడి రమేష్ ఆదివాసి జేఏసీ నాయకులు బిడ్డక రామారావు, ఈ ప్రాంతంలో ఉన్నటువంటి స్కూల్స్ హెచ్ఎంలు, మెడికల్ ఇబ్బంది వర్తక సంఘం పాల్గొన్నారు.

గర్భిణీలు సరైన ఆహారం తీసుకోవాలి

విశాలాంధ్ర-రాజవొమ్మంగి : ప్రభుత్వం తలపెట్టిన పౌష్టికాహార వారోత్సవాల సందర్భంగా రాజవొమ్మంగి సచివాలయం 2 పరిధిలో శుక్రవారం ఐసీడీస్ అధికారులు పౌష్టికాహార వారోత్సవాలను నిర్వహించారు, ఈ సందర్భంగా సర్పంచ్ గొల్లపూడి రమణి మాట్లాడుతూ గర్భిణీలు అంగన్ వడి టీచర్లు, డాక్టర్లు చెప్పినట్లు పౌష్టికాహారం తీసుకొవాలని, అలాగే హాస్పిటల్ లో ఇచ్చిన మందులను సక్రమంగా ఉపయోగించుకొని పండంటి బిడ్డలకు జన్మనివ్వాలని కోరారు, అనంతరం గర్భిణీలకు సీమంతం చేశారు, అంగన్ వడి టీచర్లు తయారు చేసిన పౌష్టికాహారాన్ని రుచి చూసి బహుమతులను అందజేశారు, ఈకార్యక్రమంలో ఎంపిపి గోము వెంకటలక్ష్మి, ఐసీడీస్ పిఓ దేవమని, మెడికల్ సిబ్బంది, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్రీడ షటిల్ కోర్ట్ ప్రారంభం

విశాలాంధ్ర-సీతంపేట : ఐటిడిఏ పరిధిలో గల చినబగ్గ బాలుర ఆశ్రమ పాఠశాల ఐటీడీఏ ఉప విద్యాశాఖ అధికారి పి.నారాయుడు దత్తత ఆశ్రమ పాఠశాలను చూస్తున్న నేపథ్యంలో మంగళవారం సందర్శించడమైనది. విద్యార్థులకు ఆడుకోడానికి అనువుగా షటిల్ బ్యాట్మెంటన్ కోర్టు నూతనంగా ప్రారంభించడమైనది. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలి, బాత్రూమ్స్ లావెట్రీస్ క్లీన్ గా ఉంచాలి, ఆగస్టు మంత్ సిలబస్ పూర్తయింది. సెప్టెంబర్ నెల సిలబస్ అవుతుంది. ఇన్ టైంలో సిలబస్ పూర్తి చేయాలి అన్నారు, అదేవిధంగా విద్యార్థులు 100% రిజల్ట్ సాధించడం కోసం ప్రతి సబ్జెక్ట్ టీచర్ ఆ సబ్జెక్టు నందు యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలి అని తెలిపారు. అనంతరం సామరెల్లి బాలికల ఆశ్రమ పాఠశాల సందర్శించడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ కోటిబాబు, ప్రధానోపాధ్యాయుడు ఏ భాస్కరరావు పాల్గొన్నారు.

సంబర జాతర ఆలయ అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేద్దాం : కలెక్టర్

విశాలాంధ్ర-మక్కువ : మండలంలో సంబర గ్రామంలో ఉత్తరాంధ్ర ఇలవేల్పు ఆరాధ్య దేవత శ్రీ సంబరపోల మా అమ్మ గుడి పనులు పరిశీలించి సంబర జాతర అందరం కలిసికట్టుగా పనిచేద్దాం అని మన్యం కలెక్టర్ శ్యాంప్రసాద్ అన్నారు. కావలసిన గ్రామా లలో రోడ్లు సిసి రోడ్లు మరుగుదొడ్లు రోడ్లు రేకుల షెడ్లు సౌకర్యాలు కల్పించాలని డెవలప్మెంట్ చేయాలని కలెక్టర్ శ్యాం ప్రసాద్ అన్నారు పారిశుద్ధ్య పనులు మన చుట్టు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని చెప్పారు అన్ని డిపార్ట్మెంట్లు పోలీస్ శాఖ రెవెన్యూ అటవీశాఖ రెవెన్యూ ఎంపీడీవో ఆఫీస్ ఇతర సిబ్బంది పాల్గొన్నారుఇతర సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శన

విశాలాంధ్ర-పాచిపెంట : మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టరు ఏ.శ్యామ్ప్రసాద్ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. తరగతి గదులు, హాజరు, విద్యార్థుల పఠనాశక్తి, నోటు పుస్తకాలు తనిఖీచేసారు. పాఠ్యాంశాలు, రామాయణం మహాకావ్యంపై విద్యార్థుల ప్రావీణ్యాన్ని, పరిజ్ఞానాన్ని పరిశీలించారు. సమ్మెటివ్ పరీక్షలలో మార్కుల ఆధారంగా ఉపాధ్యాయులు తరగతిలో చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. అవసరమైతే అదనపు తరగతులు నిర్వహించాలని తెలిపారు. ఉపాధ్యాయులు బోధించిన పాఠాలను అవలోకనం చేసుకుని పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, మంచి మార్కులు సాధించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా చూడాలన్నారు. అనంతరం పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న చిన్నారులకు నిర్వహిస్తున్న రక్త పరీక్షలను పరిశీలించారు. ఒక విద్యార్థినికి స్వయంగా రక్తపరీక్ష నిర్వహించి రక్తంలోని హిమోగ్లోబిన్ ఫలితాలను పరిశీలించారు. రక్తహీనత ఉండటంవల్ల విద్యార్థుల శారీరక ఎదుగుదల లోపిస్తుందని, ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు, ప్రధానోపాధ్యాయులు బాధ్యతగా తీసుకొని పౌష్టికాహారం అదేవిధంగా ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. అవసరమైన వారికి ఐరన్ మాత్రలను అందివ్వాలన్నారు. మన బడి-మన తోట కార్యక్రమంలో భాగంగా పాఠశాలల ఆవరణలో కిచెన్ గార్డెన్ను పెంపొందించాలన్నారు. తాజా కూరగాయలు, ఆకుకూరలు ద్వారా పొందే పౌష్టికాహార విలువలు గుర్చి పిల్లలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓకే హేమలత, ప్రధానోపాధ్యాయులు బి.ఈశ్వరరావు, ఉపాధ్యాయులు ఏ.యశోద, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అరకులోయలో ఘనంగా జాతీయ హిందీ దినోత్సవం

విశాలాంధ్ర-అరకులోయ: అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు లోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ హిందీ దినోత్సవ వేడుకలు శుక్రవారం అత్యంత ఘనంగా జరిగాయి. డిగ్రీ కళాశాల హిందీ విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భరత్ కుమార్ నాయక్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ భాష హిందీని విద్యార్థులు ఎవరు నిర్లక్ష్యం చేయరాదన్నారు. తెలుగు ఇంగ్లీష్ భాషలతో పాటే హిందీ భాషకు కూడా అనేక ప్రాధాన్యత లు ఉన్నాయన్నారు. మనం ఎంత చదువు చదివిన ఇతర రాష్ట్రాలలో ఉద్యోగాలు పొందాలంటే హిందీ భాష తప్పనిసరి అని ఆయన తెలిపారు. హిందీ ఇంగ్లీష్ తెలుగు భాషలో పరిపూర్ణత సంపాదిస్తే దేశంలోనే కాకుండా ప్రపంచంలో ఎక్కడైనా రాణించవచ్చని ఆయన తెలియజేశారు. ముఖ్యంగా హిందీ భాష నేర్చుకుంటే ఉత్తరాది రాష్ట్రాలలో జీవనం కొనసాగించడం అత్యంత సులభతరం అవుతుందని ఆయన అన్నారు. హిందీ అధ్యాపకురాలు పి. సుందరి రాణి మాట్లాడుతూ హిందీ భాషను నేర్చుకోవడానికి ప్రతి ఒక్కరు పరితపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. హిందీ భాష నేర్చుకోవడం ద్వారా ఎటువంటి ఇబ్బందులు భవిష్యత్తులో కలగవన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. పుష్పరాజ్, మహిళా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి.చలపతిరావు, జాతీయ సేవ విభాగం పిఒలు నాగబాబు, వై విజయలక్ష్మి, ఎం.అనితకుమారి, అధ్యాపకులు ఎస్.రాజు, లచ్చన్న, సోంబాబు, అంబిక, కామేశ్వరరావు, అప్పారావు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యక్తిగత కక్షలతో దాడి... ప్రాణాపాయ స్థితిలో వ్యక్తి

విశాలాంధ్ర-కురుపాం : వ్యక్తిగత కక్షలతో త్రాగిన మైకంలో దాడి చేయడంతో గౌడు శ్రీధర్ అనే వ్యక్తికి తలకు గాయమై ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడు. శుక్రవారం తెల్లవారు జామున స్థానిక గౌడువీధి సమీపంలో ఈ సంఘటన జరిగింది. గౌడు లల్లు అలియాస్ రవి అనే యువకుడు నిద్రలో ఉన్న గౌడు శ్రీధర్ తలపై రాడ్డు తో మోదటంతోతీవ్రంగా గాయపడ్డాడని కురుపాం ఎస్ఐ షణ్ముఖరావు తెలియజేసారు. వీరిరువురి మధ్య గత కొంత కాలంగా గొడవలు జరుగుతన్నాయని ఎస్ఐ తెలిపారు. శ్రీధర్ రాత్రి ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో రవి దాడికి పాల్పడ్డారు. గాయపడిన శ్రీధర్ ను కురుపాం ఆసుపత్రికి తరలించగా ప్రాథమిక వైద్యం అందించి మెరుగైన వైద్యం కోసం పార్వతీపురం రిఫర్ చేసారని అక్కడ కూడ పరిస్థితి విషమంగా ఉండటం తో విశాఖ కెజీహెచ్కు తరలించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి నిందితుడిని అదుపులోనికి తీసుక న్నామని చెప్పారు. దర్యాప్తు జరుగుతోందని తెలిపారు.

నేడు హైస్కూల్ రోడ్లో అన్న సమారాధన

విశాలాంధ్ర-అరకులోయ : గణపతి నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా గణపతి నవరాత్రి మహోత్సవంలో భాగంగా అరకులోయ పట్టణంలోని హైస్కూల్ రహదారిలో రెడ్ రెబల్స్ యూత్ కమిటీ ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద శనివారం అన్న సమారాధన కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ వినాయక నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయని ఈ ఉత్సవాల్లో భాగంగానే శనివారం భక్తుల సహకారంతో అన్న సమారాధన కార్యక్రమం భారీగా నిర్వహిస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో అరకులోయ మండల ప్రజలు, భక్తజనులు, పర్యటకులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదలు స్వీకరించి ఆ గణనాథుని కరుణ కటాక్ష వీక్షణలో పొందాలని కమిటీ సభ్యులు తెలియజేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని వారు తెలిపారు.

ఏచూరి మరణం సిపిఎం పార్టీకి తీరని లోటు

ఘనంగా నివాళి అర్పించిన కే సాంబమూర్తి

విశాలాంధ్ర-కొమరాడ : ఏచూరి సీతారాం మరణం దేశ రాజకీయాల్లో తీరని లోటని సిపిఎం పార్టీ మండల కన్వీనర్ కే సాంబమూర్తి అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ సిపిఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి పట్ల ఘనంగా ఆయన యొక్క చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు గురువారం సిపిఎం పార్టీ అగ్ర నేత పేదల పెన్నిధి అట్టడుగు వర్గాలతో మంచి అనుబంధం ఉన్న వ్యక్తి మరియు, అటు పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ముఖ్యంగా రైతాంగ సమస్యల పైన తెలుగు ఇంగ్లీషు హిందీ మరియు ఇతర భాషల్లో అనర్గళంగా కార్మికుల సమస్యల పైనదళితులు!గిరిజనులువ్యవసాయ కూలీలు సమస్యలపై మాట్లాడిన వ్యక్తిని అలాగే ఆయన జీవితాంతం రాజీ లేని పోరాటం చేసిన మేధావి సీతారాం ఏచూరి దేశ రాజకీయాల్లో గౌరవాన్ని పొందారని అలాంటి వ్యక్తి మరణించడం ఆయన యొక్క ఆశయాల సాధన దిశగా అన్ని వర్గాల ప్రజలు పోరాటం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆ విధంగా పోరాటం చేసి సమస్యలు పరిష్కరించుకోవడమే ఆయనకిచ్చిన నిజమైన ఘన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయిరాం అప్పలనాయుడు కాంతర్ బాబ్జి వెంకటేశు బలరాం సుబ్బారావు రామారావు రామస్వామి పాల్గొన్నార.

చట్రాపల్లి బాధితులకు అండగా ఉంటాం

అరకు ఎంపీ తనూజ రాణి, జెడ్పీ చైర్పర్సన్ సుభద్ర

విశాలాంధ్ర-జీకే వీధి : ఇటీవల కొండచరియలు విరిగిపడి ధ్వంసమైన జీకే వీధి మండలం గాలికొండ పంచాయతీ చట్రాపల్లి గ్రామ బాధితులను వైకాపా అల్లూరి జిల్లా అధ్యక్షురాలు, పాడేరు మాజీ శాసన సభ్యురాలు కొట్ట గుల్లి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో అరకు ఎంపీ గుమ్మ తనుజారాణి, ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర లు సంయుక్తంగా చట్రాపల్లి వెళ్లి బాధితులను శుక్రవారం పరామర్శించారు. ముందుగా బాధితులతో మాట్లాడి ఇబ్బందులు అడిగి తెలుసుకున్న వారు జరిగిన ప్రమాదం పై ఆరా తీశారు. అనంతరం వారికి సంరక్షణ కేంద్రంలో అందిస్తున్న భోజన సదుపాయాన్ని స్వయంగా పరిశీలించారు. బాధితులకు జిల్లా పరిషత్ చైర్పర్సన్ సుభద్ర, అల్లూరి జిల్లా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, బుచ్చయ్యపేట, మునగపాక, పరవాడ జెడ్పిటిసిలు దొండ రాంబాబు, పెంటకోట సోమసత్యనారాయణ, పైలా రాజు లు సమకూర్చిన నిత్యావసర సరుకులతో కూడిన ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండ చరియలు విరిగిపడి ప్రాణాలు కోల్పోయిన కుమారికి, ఆసుపత్రిలో తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్న వారికి, సర్వం కోల్పోయిన గ్రామస్తులకు న్యాయం జరిగే వరకు బాధితుల తరఫున పోరాటం చేస్తామని అన్నారు. వైకాపా అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బాధితులకు తమ సొంత నిధులతో సహాయం అందించడం జరిగిందన్నారు. సర్వం కోల్పోయిన బాధితులకు అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. అత్యవసరంగా నివాసం ఉండేందుకు కంటైనర్ హౌసెస్ ఏర్పాటు, శాశ్వత ప్రాతిపదికన మోడల్ కాలనీ నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వంతో చర్చించి బాధితులకు అన్ని విధాల న్యాయం జరిగే వరకు కృషి చేస్తానని ఎంపీ తెలిపారు. గిరిజనులంటే ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి అంత అలుసా? గిరిజనుల ప్రాణాలకు ఐదు లక్షల విలువ కడతారా అని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన ఫార్మాసిటీ ఎసెన్షియల్ కంపెనీలో ప్రమాద బాధితులకు కోటి రూపాయలు ప్రకటించిన ప్రభుత్వం ప్రకృతి విపత్తు వల్ల ప్రాణం కోల్పోయిన గిరిజన మహిళల కుటుంబానికి మాత్రం ఐదు లక్షల ప్రకటించడం వెనుక ఆంతర్యం ఏమిటన్నారు. సర్వం కోల్పోయి నడిరోడ్డు మీద కట్టుబట్టలతో నిలబడితే కనీసం పరామర్శించేందుకు ప్రభుత్వం నుంచి ఒక్కరైనా రాకపోవడం దుర్మార్గమన్నారు. గిరిజన శాఖ మంత్రి బాధితులను పరామర్శించకుండా వెళ్ళిపోయారని ఆరోపించారు. ప్రాణాలు కోల్పోయిన కుమారి కుటుంబానికి కోటి రూపాయలు, ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారికి రూ.50 లక్షలు సర్వం కోల్పోయిన వారికి ఐదు లక్షలు ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం స్పందించకపోతే పోరాటానికి సిద్ధమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీకే విధి, చింతపల్లి ఎంపీపీలు బోయిన కుమారి, కే అనూష దేవి, చింతపల్లి జడ్పిటిసిలు పోతురాజు బాలయ్య, సూర్యనారాయణ, పెదబయలు జడ్పిటిసి కూడా బొంజు బాబు వైఎస్ఆర్సిపి చింతపల్లి మండల అధ్యక్షులు రవి, ఎంపీడీవో, రెవెన్యూ అధికారులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణత అభియాన్తో ఎన్నో ప్రయోజనాలు

విశాలాంధ్ర-వై.రామవరం : నీతి అయోగ్ ద్వారా కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న సంపూర్ణత అభియాన్ వల్ల గ్రామాలకు ప్రయోజనాలు కలుగుతాయని యార్లగడ్డ సర్పంచ్ పల్లాల పద్మావతి అన్నారు. శుక్రవారం పైడిపుట్ట గ్రామంలో ఎంపీడీవో కె.బాపన్న దొర ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో డ్రింకింగ్ వాటర్, డ్రైనేజీలు, సీసీ రోడ్లు వంటి మౌలిక వసతులు కల్పించబడతాయన్నారు. అనంతరం యార్లగడ్డ ఆశ్రమపాఠశాల ను తనిఖీ చేసి విద్యార్దులకు అందుతున్న వసతి సౌకర్యాలను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శుభలక్ష్మి, పంచాయితీ కార్యదర్శి భార్గవ చరణ్, సచివాలయం, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

పురాతన పనిముట్లపై మోజు తగ్గని ఆదివాసులు

విశాలాంధ్ర-అనంతగిరి : మండలంలోని గుమ్మ గిరిజన గ్రామంలో పాతతరంకి చెందిన వాడుక సామాగ్రి ని వినియోగిస్తూ ఉండడం విశాలాంధ్ర దృష్టిలో పడ్డాయి ఈ హైటెక్ యుగములో అనేక పనిముట్లు కరెంటుతో పని చేసేవి వాడుకలో ఉన్న గిరిజనులు మాత్రం పాత రాయితో చేసిన వస్తువులు వాడు వాడుతుండడం విశేషం ఓల్డ్ ఇజ్ గోల్డ్ అనే సామెత ఈ వస్తువుల వాడకతో స్పష్టమైనది ఈ రాతియుగం నాటి పశువులకు మేత పెట్టే తొట్టి అలాగే నీరు ఉపయోగించే తొట్టి అనంతగిరి మండలంలోని గుమ్మ పంచాయతీ కేంద్రంలో ఆదివాసీల ఇళ్ళ ముందు కనిపించాయి.

తెరచాటుకు వెళ్ళనున్న కోటదుర్గమ్మ

విశాలాంధ్ర-పాలకొండ : ఉత్కలాంధ్ర ఆరాధ్యదైవం పాలకొండ ఇలవేల్పు శ్రీకోటదుర్గమ్మ తల్లి వారు శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా, సెప్టెంబర్ 19వ తేదీ నుండి అమ్మవారు తెరచాటుకు వెళ్ళనున్నారు. మరల అక్టోబర్ 3వ తేదీ నుంచి 12వ తేదీ వరకు దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నారు అలాగే మూడవ తేదీన భవానీ దీక్షలు తొమ్మిదిన సరస్వతీ దేవి పూజ పదవ తేదీన దుర్గాష్టమి 11వ తేదీన మహర్నవమి 12వ తేదీన విజయదశమితో ఉత్సవాలు ముగుస్తున్నాయి అని ఆలయ కార్య నిర్వహణ అధికారి మురళీకృష్ణ ప్రధాన అర్చకులు డి.లక్ష్మీ ప్రసాద్ శర్మలు(బుజ్జి బాబు)తెలిపారు 13న భవాని దీక్షల విరమణ ఉంటుందని అన్నారు స్థానిక శాసన సభ్యుడు నిమ్మక జయకృష్ణ అధ్యక్షతన తాత్కాలిక ఉత్సవ కమిటీని నియమించడం జరుగుతుందని తెలిపారు.

బాధితులకు అండగా ఉంటాం

గిరిజన ఉద్యోగుల సంఘం

విశాలాంధ్ర-చింతపల్లి : చట్రాపల్లి బాధితులను ఆదుకునేందుకు గిరిజన ఉద్యోగుల సంఘం స్పందించింది. ఉపాధ్యాయులు, దాతల సహాయంతో బాధితులకు దుస్తులు వంట పాత్రలు, నిత్యవసర సరుకులు సమకూర్చుకుని శుక్రవారం చట్రాపల్లి గ్రామానికి వెళ్లి బాధితులకు అందజేశారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ముర్ల వెంకటరమణ, లోచలి రామకృష్ణ లు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు ముందుకు వచ్చి విరివిగా ఆర్థిక సహాయాన్ని అందించి బాధితులకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు. అల్పపీడన ప్రభావంతో అతలాకుతలమైన మన్య ప్రాంతం తేరుకునేందుకు చాలా సమయం పడుతుందని ఈలోగా బాధితులకు భరోసాగా ఈ ప్రాంతానికి చెందిన వారీగా తమ వంతు సహాయంగా వీటిని అందజేయడం జరుగుతుందని వారు తెలిపారు.

చట్రాపల్లి గ్రామంలో పారిశుద్ధ్య పనులు మెరుగుపరచాలి

భారీ వర్షానికి కొట్టుకుపోయిన చట్రాపల్లి గ్రామంలో ఆదివాసి గిరిజన సంఘం బృందం పర్యటన

విశాలాంధ్ర-జీకే విధి : అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం గాలికొండ పంచాయితీ భారీ వర్షానికి కొట్టుకుపోయిన చట్రాపల్లి గ్రామంలో ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ అధ్యక్షులు ధర్మన్న పడాల్ జిల్లా ఉపాధ్యక్షులు చిరంజీవి, రాంబాబు గాలికొండ ఎంపీటీసీ బుజ్జిబాబు బృందం పర్యటించి బాధితులను పరామర్శించి గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమాదంలో మృతి చెందిన కుటుంబానికి 25 లక్షలు ఎక్స్గ్రేషియా గాయాలైన వారికి రెండున్నర లక్షల నష్టపరిహారం ఇవ్వాలని, గ్రామంలో సుమారు 70 మేకలు 8 పశువులు వందలాది కోళ్లు చనిపోయాయని ఒక్కొక్క మేకకు 10 వేలు , ఒక్కొక్క పశువులకు 25 వేలు, ఒక్కొక్క కోళ్లకు రూ. 500 చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులు సాగు చేస్తున్న రాజ్మా చిక్కుళ్ళు సుమారు ఐదు టన్నులు నేలపాలు అయిందని వీటిని సమగ్రంగా అంచన వేసి ప్రతి ఆదివాసి కుటుంబానికి నష్టపరిహారం ఇవ్వాలని, ఇల్లు సర్వం కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయ షెడ్లు నిర్మాణం చేసి ఇవ్వాలని, గ్రామంలో చనిపోయిన మేకలు ఆవులు కోళు వల్ల దుర్గంధం తీవ్రంగా ఉందని తక్షణమే పారిశుద్ధ్య పనులు చేయాలని ఇప్పటికీ ఆ గ్రామంలో అరకుర మాత్రమే పారిశుద్ధ్య పనులు చేపట్టాలన్నారు. గ్రామంలో ఆరు నెలల పాటు 2025 జనవరి వరకు ఉచితంగా బియ్యం, కందిపప్పు, ఇతర నిత్యవసర సరుకులు ఉచితంగా పంపిణీ చేయాలని, పూర్తిగా ఇల్లు ధ్వంసమైన కుటుంబాలకు ప్రభుత్వ ఆధార్ కార్డు, రేషన్ కార్డు, భూమి పట్టాలు ఇతర ధ్రువపత్రాలు తక్షణమే పునరుద్ధరణ చేయాలని పునరవాస కేంద్రంలో బిపిడి బియ్యం వండి పెట్టాలని త్రాగడానికి మినరల్ వాటర్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ పర్యటనలో గాలికొండ మాజీ సర్పంచ్ గెమ్మెలి మల్లేశ్వరి, చంద్రావు, కృష్ణచంద్ర, భూపతి రాజు గ్రామస్తులు పాల్గొన్నారు.

గబ్బాడ సింహాచలం మృతి తెదేపా పార్టీకి తీరని లోటు

ఆ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటాం

పార్టీ జెండాతో ఘన నివాళి అర్పించిన గిడ్డి ఈశ్వరి, కిడారి శ్రావణ్

కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పిన దోన్నుదొర

విశాలాంధ్ర-పాడేరు : తెలుగుదేశం పార్టీకి ఎంతో చురుకుగా పనిచేసి అందరిని కలుపుకొని పోయి పార్టీయే ప్రాణంగా నమ్మిన ఎస్ టి సెల్ రాష్ట్ర కార్యదర్శి గబ్బాడ. సింహాచలం గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతు శుక్రవారం తుది శ్వాస విడిచారు. ఈ విషయం తెలుసుకున్న పాడేరు నియోజకవర్గం ఇంచార్జి గిడ్డి ఈశ్వరి, అరకు పార్లమెంట్ ఇంచార్జి కిడారి శ్రావణ్ కుమార్, అరుకు నియోజకవర్గం ఇంచార్జి దోన్ను దొర, సింహాచలం ప్రార్థివదేహానికి పార్టీ జెండా కప్పి పూలమాలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ సింహాచలం మృతి చెందడం చాలా బాధాకరమని, కుటుంబ సభ్యులందరూ ధైర్యంగా ఉండాలని మీ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని, అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. సింహాచలం మృతి తెలుగు దేశం పార్టీకి తీరని లోటని, అందరితో కలిసిమెలిసి ఉంటు పార్టీ కార్యక్రమాలకు చురుగ్గా పాల్గొనే వారని, పార్టీ కోసం కష్టపడే తత్వం ఉన్న వారని, తెలుగు దేశం పార్టీ ప్రతి కార్యకర్త కు ఎటువంటి ఆపద వచ్చినా ఆదుకొంటుందన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్ల శ్రీనివాసరావు దృష్టికి తీసుకువెళ్లి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. నియోజకవర్గ కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు కుటుంబ సభ్యులు తదితరులు సింహాచలం పార్థివదేహానికి నివాళులు అర్పించారు.

బాల్య వివాహాలను అరికట్టడం అందరి బాధ్యత : తహసిల్దార్

విశాలాంధ్ర-గంగవరం : బాల్యవివాహాలను అరికట్టడంలో అందరూ బాధ్యత వహించాలని తహసిల్దార్ సిహెచ్ శ్రీనివాసరావు అన్నారు. ఐసిడిఎస్ కార్యాలయంలో తహసిల్దార్ అధ్యక్షతన అల్యవివాహాల నిరోధక కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో బాల్యవివాహాలు జరగకుండా నిరోధక కమిటీ యాక్టివ్ గా ఉండాలన్నారు. గత నెల రోజుల నుండి ఏవిధమైన బాల్య వివాహాలు మన మండలంలో జరగలేదని కమిటీ సభ్యులు తెలిపారు. ప్రతీ నెలా మొదటి శుక్రవారం గ్రామస్థాయి లోనూ, రెండవ శుక్రవారం మండల స్థాయిలోను, మూడవ శుక్రవారం డివిజనల్ స్థాయిలోనూ, 4వ శుక్రవారం జిల్లా స్థాయిలోను ఈ మీటింగ్స్ కలెక్టరు సర్ ఆదేశానుసారం నిరవహించడం జరుగుతుందన్నారు. ఈ ఈ సమావేశంలో సిడిపిఓ లక్ష్మి, మండల విద్యాశాఖ అధికారి.మల్లేశ్వరరావు , తెలుగు ఏపీఎం, డిప్యూటీ తహసిల్దార్ వీర భద్రరావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ భావన, ఏఎస్ఐ.రాంబాబు మండల పరిషత్, సూపరింటెండెంట్, ఐసిడిఎస్ సూపర్వైజర్ టీ సత్యవతి పాల్గొన్నారు.

బాల్యవివాహాలపై అవగాహన కల్పిస్తేనే అరికట్టేందుకు ఆస్కారం

ఎంపీడీవో వెంకటరావు

విశాలాంధ్ర-హుకుంపేట : మారుమూల గ్రామాల్లో బాల్యవివాహాలపై అవగాహన కల్పిస్తేనే వాటిని అరికట్టేందుకు ఆస్కారం ఉంటుందని ఎంపీడీవో వెంకటరావు పేర్కొన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాయంలో ఐసీడీఎస్ సిడి పీవో బాలచంద్రమణి దేవి ఆధ్వర్యంలో బాల్యవివాహాలు ఆరికట్టేందుకు గ్రామ, పంచాయతీ అధికారులు, మహిళ పోలీసులతో సమావేశం ఏర్పాటు చేసి అవగాహనలు కల్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా గ్రామాల్లో బడి మానేసి ఇంటికి పరిమితమైన బాలికలు వివరాలు, చదువుకో కుండా ఇంటికే పరిమితమైన బాలికల వివరాలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. గ్రామాల్లో మారుమూల గ్రామాల్లో ప్రతి ఇంటికి తెలిసే విధంగా బాల్యవివాహాలు చేస్తే నేరం అని చేసిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని అవగాహన కల్పించాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో ఎంఈవో 1 చెల్లయ్య ఎంఈఓ 2 ఈశ్వర్ రావు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, హెల్త్ సూపర్వైజర్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్, మహిళ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.